


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## యోగాంధ్రతో కొత్త చరిత్ర

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు అపూర్వ చరిత్రను లిఖించాయి. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు యోగర్షి స్వామి రామ్‌దేవ్‌తో కలిసి యోగాభ్యాసం చేసి ప్రజలను ఉత్తేజపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాల్లో ఏకకాలంలో యోగా సాధన జరగడం విశేషం. 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షలమంది శిక్షకులు పాల్గొనడంతో రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. జిల్లా, మండలస్థాయిలో యోగా పర్యవేక్షణ అధికారులను నియమించనున్నారు. సంజీవని ప్రాజెక్టులో యోగాను భాగం చేసి ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు సీఎం ప్రకటించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా యోగాను ఇంటింటికీ చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢంగా అడుగులు వేస్తోంది.

### యోగాతోనే హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ




2

*యోగాతోనే హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధ్యం. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో యోగర్షి స్వామి రామ్‌దేవ్ జీ, ఆచార్య బాల్‌కృష్ణ జీ, యోగా ఔత్సాహికులతో కలిసి ఆసనాలు వేయడం ఆనందంగా అనిపించింది. యోగా మానవాళికి భారతదేశం అందించిన అమూల్యమైన వరం. అన్ని వయసులు, నేపథ్యాల వారికి ఉపయోగపడే యోగా.. ఆరోగ్యం, సంతోషం, మానసిక సమతుల్యతకు సరళమైన మార్గం. నేటి వేగవంతమైన జీవనశైలిలో సొంత ఆరోగ్యానికి, ప్రియమైన వారి శ్రేయస్సుకు సమయం కేటాయించడం అత్యంత అవసరం కూడా. ప్రతి ఒక్కరూ రోజూ కొద్ది నిమిషాలైనా యోగాభ్యాస సాధనతో ఆరోగ్యకరమైన జీవనాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిస్తున్నా. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడమే నా లక్ష్యం. యోగా ద్వారా ప్రజారోగ్యాన్ని పెంపొందించడం.. ఆ లక్ష్యసాధనలో ఇది కీలకమైన అడుగు.*

*–నారా చంద్రబాబు నాయుడు*



# స్వర్ణగ్రామాల్లో యోగ మందిరాలు

- ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం
- టెక్నాలజీకి ఆధ్యాత్మికను అనుసంధానిస్తే అన్‌స్టాపబుల్
- ఆగస్టు 15నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని అమలు
- భారత శక్తిని ప్రపంచానికి చాటుతున్న ప్రధాని సేవలు శ్లాఘనీయం
- తిరుపతిలో యోగాంధ్ర-2027
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేష్ యోగాసనాలు
- సమాజ హితానికి బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ



*స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగ మందిరాలు నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఐజీఎం స్టేడియంలో యోగా గురు రామ్‌దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేసిన సీఎం.. సాంకేతికతకు ఆధ్యాత్మికత తోడైతే అన్‌స్టాపబుల్ అని నొక్కిచెప్పారు. యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్, జిల్లా, మండలస్థాయి పర్యవేక్షణ అధికారులు, నిపుణుల బృందం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షలమంది శిక్షకులు పాల్గొనడంతో రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు.*







## క్యాన్సర్ బాధితులకు దేవాలయం..
# బసవతారకం ఆస్పత్రి

- పేదలకు అందుబాటులోకి ఖరీదైన క్యాన్సర్ చికిత్స
- 25 ఏళ్లలో 650 పడకల క్యాన్సర్ ఆస్పత్రిగా సేవలు
- పవిత్ర యజ్ఞంగా నిర్వహిస్తున్న బాలకృష్ణ
- హైదరాబాద్‌లో నేడు రజతోత్సవాలు
- హాజరు కానున్న సీఎం చంద్రబాబు

5

# ఇక ప్రోగ్రెస్ రిపోర్టులు!



4

- ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై కసరత్తు
- సోమవారంనుంచి కీలకాంశాలపై పీటీఆర్‌లు
- మొత్తం 10 అంశాలపై రిపోర్టులు సిద్ధం
- 4 అంశాల రిపోర్టులను విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు

*విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో టీడీపీ ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు. నేడు న్యూఢిల్లీలోని తాజ్ పేలస్‌లో జరగనున్న రిపబ్లిక్ సమ్మిట్ 2026లో లోకేష్ పాల్గొంటారు. "గ్రేట్ పవర్ ఇండియా.. నేషన్ ఫస్ట్" థీమ్‌తో జరిగే సదస్సులో దేశంలోని అగ్రశ్రేణి నేతలు పాల్గొననున్నారు.*



### యోగాంధ్ర 2026
## లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు

*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర 2026' సామూహిక ఆరోగ్య, యోగా ఉద్యమానికి అంతర్జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా అపూర్వమైన రీతిలో ప్రజా సమీకరణ, రికార్డుస్థాయి భాగస్వామ్యంతో విజయవంతమైన మెగా కార్యక్రమం లండన్‌కు చెందిన ప్రతిష్టాత్మక "వరుల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం దక్కించుకుంది.*

4

చైతన్యరథం



# స్వర్ణగ్రామాల్లో యోగ మందిరాలు

- ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం
- టెక్నాలజీకి ఆధ్యాత్మికను అనుసంధానిస్తే అన్‌స్టాపబుల్
- ఆగస్టు 15నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని అమలు
- భారత శక్తిని ప్రపంచానికి చాటుతున్న ప్రధాని సేవలు శ్లాఘనీయం
- తిరుపతిలో యోగాంధ్ర-2027
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేష్ యోగాసనాలు
- సమాజ హితానికి బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ




అమరావతి (చైతన్య రథం): ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో యోగా మందిరాలను నిర్మిస్తామని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు రామ్‌దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సీఎం చంద్రబాబు యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సీఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజీఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటలనుంచి రామ్‌దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్‌దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రధాని మోదీ ప్రపంచానికి భారతదేశ శక్తిని చాటుతున్నారు. దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు... ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారతదేశం. ఫిజికల్, మెంటల్ ఫిట్‌నెస్ పెంచేది యోగానే. యోగాను ప్రజలకు దగ్గర చేసిన రామ్‌దేవ్ బాబా కృషి అమోఘం. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్‌తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

### యోగా కోసం ప్రత్యేక పోర్టల్

"యోగాంధ్ర-2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం. ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం. 1.33 లక్షల సెంటర్లల్లో కోటిమందికి పైగా యోగ సాధన చేస్తున్నారు. ఇంటింటికి యోగా చేరాలి. ప్రజారోగ్యం బాగుండాలి. ఇదే ప్రభుత్వ లక్ష్యం. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తాం. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండలస్థాయి అధికారులను నియమిస్తాం. స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తాం. యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాం. జంక్‌ఫుడ్ వద్దు, ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా పెడదాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరి చేరదు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం. సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం. సంజీవనిలో యోగాను చేరుస్తాం. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి. అప్పుడు ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. నేను 30 ఏళ్లనుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడంవల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. టెక్నాలజీకి ఆధ్యాత్మికతత తోడైతే అన్‌స్టాపబుల్. నేటితరం టెక్నాలజీని అడాప్ట్ చేసుకున్నట్టే... యోగాను, ఆధ్యాత్మికతను అడాప్ట్ చేసుకోవాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షలమంది శిక్షకులు యోగాలో పాల్గొన్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కాయి. వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, శ్రీనివాస వర్మ, యోగా-నేచురోపతి సలహాదారు మంతెన సత్యనారాయణరాజు, మంత్రులు సత్యకుమార్ యాదవ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, సవిత, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్‌కుమార్, ఆయుష్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ, పతంజలి ఆయుర్వేద సహ-వ్యవస్థాపకులు ఆచార్య బాలకృష్ణ, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చైతన్యరథం







రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. యోగా గురు బాబా రాందేవ్‌తో కలిసి ముఖ్యమంత్రి యోగాభ్యసనాలు చేశారు. యోగాంధ్ర లోగోవున్న షర్ట్ ధరించి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుతో యోగా గురువు రామ్‌దేవ్ బాబా ప్రాణాయామం చేయించారు. అనులోమ, విలోమ పద్ధతిలో ప్రాణాయామం చేసిన ముఖ్యమంత్రి, వేదికమీద వివిధ రామ్‌దేవ్ బాబా శిష్యగణం వేసిన వివిధ యోగాసన భంగిమలను ఆసక్తిగా తిలకించారు. వేంకటేశ్వర సుప్రభాతం, గోవింద నామ స్మరణతో ఐజీఎం స్టేడియంలో ముఖ్యమంత్రి యోగా సాధన ఆసక్తికంగా సాగింది. అనంతరం యోగా దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగరవాసులు పెద్దఎత్తున యోగా కార్యక్రమానికి హాజరయ్యారు.


















# ఇక ప్రోగ్రెస్ రిపోర్టులు!

- ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై పూర్తి సమాచారం
- సోమవారంనుంచి కీలకాంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు
- మొత్తం 10 అంశాలపై రిపోర్టులు సిద్ధం
- 4 అంశాల రిపోర్టులను విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై 'ప్రోగెస్ రిపోర్ట్ 2024-26' పేరుతో విడుదల చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేతపత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేతపత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రొగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేతపత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసంవైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతెలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.

రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతోపాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో 'డెవలప్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో 'గుడ్ గవర్నెన్స్' ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం, పీ4 వంటి వాటితో 'వెల్ఫేర్ -ఎంపవర్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు.

వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రొగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# 'యోగాంధ్ర 2026'కు లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర 2026' సామూహిక ఆరోగ్య, యోగా ఉద్యమానికి అంతర్జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా అపూర్వమైన రీతిలో ప్రజా సమీకరణ, రికార్డుస్థాయి భాగస్వామ్యంతో విజయవంతమైన మెగా కార్యక్రమం లండన్‌కు చెందిన ప్రతిష్టాత్మక "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం దక్కించుకుంది.

అంతర్జాతీయ రికార్డుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ - సౌత్ రీజియన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఉల్లాజి ఎలియాజర్ ముఖ్యమంత్రికి అందజేశారు. అవార్డును ఆయుష్ శాఖకు ఇచ్చి.. అభినందించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. అందరి సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందన్నారు.

**లక్ష్యాన్ని మించిన రిజిస్ట్రేషన్లు:** 'యోగాంధ్ర 2026' ద్వారా రాష్ట్రంలో 1.05 కోట్లమంది యోగా ఔత్సాహికులను భాగస్వామ్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆ లక్ష్యాన్ని అధిగమించి ఏకంగా 1.07 కోట్లమంది రిజిస్ట్రేషన్లు చేసుకుని కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్రను సృష్టించింది.


**భారీ మానవ వనరుల నెట్‌వర్క్:** యోగాను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు 7,745 మంది యోగా మాస్టర్ ట్రైనర్లు, 2.61 లక్షలమంది సాధారణ యోగా ట్రైనర్లు, 511మంది యోగా గురువులు తమ సేవలను అందించారని ఆయుష్ డైరెక్టర్ రోణశీకి గోపాలకృష్ణ చెప్పారు.

### అపారమైన మౌలిక వసతులు

రాష్ట్రవ్యాప్తంగా 1,32,183 కేంద్రాలను గుర్తించి, ఒకేసారి 1.45 కోట్లమంది యోగా సాధన చేసేలా భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే, 26 థీమాటిక్ యోగా ప్రదర్శనల ద్వారా 35,603 మంది, మరియు రాష్ట్రంలోని 55 ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో నిర్వహించిన యోగా ప్రదర్శనలలో 59,458 మంది భాగస్వాములయ్యారు.

### గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పోటీలు:

విలేజ్/ వార్డు సెక్రటేరియట్ స్థాయి (1,20,696 పోటీలు) నుండి మొదలుకొని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల వరకు బహుళంచెల పోటీలను నిర్వహించారు. రాష్ట్రస్థాయి తుది పోటీలలో 372 మంది ప్రతిభావంతులు పోటీ పడగా, 66 మంది విజేతలుగా నిలిచి రాష్ట్ర యోగా పర్యావరణ వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారని ఆయుష్ డైరెక్టర్ గోపాలకృష్ణ వివరించారు.



*డాక్టర్ సూరపనేని సురేష్ బాబు కుమార్తె సుప్రభ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు. తాడిగడపలోని అన్నేవారి కళ్యాణమండపంలో ఆదివారం కార్యక్రమానికి హాజరై.. కాబోయే దంపతులు సుప్రభ, రామచంద్రమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు.*



# క్యాన్సర్ బాధితులకు దేవాలయం..

# బసవతారకం ఆస్పత్రి

- పేదలకు అందుబాటులోకి వచ్చిన ఖరీదైన క్యాన్సర్ చికిత్స
- 25 ఏళ్లలో దేశంలోనే పేరొందిన 650 పడకల సమగ్ర క్యాన్సర్ ఆస్పత్రిగా సేవలు
- ఏడాదికి 3 లక్షలమంది అవుట్ పేషెంట్లు, 90 వేలమంది ఇన్ పేషెంట్లకు సేవలు
- పవిత్ర యజ్ఞంగా బసవతారకం ఆస్పత్రిని నిర్వహిస్తున్న బాలకృష్ణ
- 25 ఏళ్లుగా నిరంతరం సేవలందిస్తోన్న బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
- హైదరాబాద్‌లో బసవతారకం ఆస్పత్రి రజతోత్సవాలు
- సోమవారం రజతోత్సవాలకు హాజరు కానున్న సీఎం చంద్రబాబు




హైదరాబాద్ (చైతన్య రథం): క్యాన్సర్ చికిత్సను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రారంభమైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న వారి జీవితాలు మధ్యలోనే ముగిసిపోకూడదన్న ఆలోచనతో బసవతారకం పేరిట క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో రూపుదిద్దుకుంది ఈ సంస్థ. ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్య సేవలను తక్కువ ఖర్చుతో, లాభాపేక్ష లేకుండా అందించాలన్న లక్ష్యంతో దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 1988లో ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. వైద్యరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పాటుకు పునాదులు పడగా, 2000 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేతులమీదుగా 100 పడకలతో ఆస్పత్రి ప్రారంభమైంది. అనంతరం సేవల విస్తరణకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా ఎదిగింది.

**పేదల ఆస్పత్రి బసవ తారకం**

గత పాతికేళ్లుగా సేవాభావం, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తూ బసవతారకం ఆస్పత్రి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాలనుంచి కూడా వేలాది మంది రోగులు బసవ తారకం ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ప్రతి ఏడాదీ 3 లక్షలమందికి పైగా అవుట్‌పేషెంట్లు, సుమారు 90 వేలమంది ఇన్‌పేషెంట్లకు ఆస్పత్రి సేవలందిస్తోంది. ఇప్పటివరకు 8 వేలకుపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, 86 బోన్ మారో మార్పిడి చికిత్సలు నిర్వహించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆస్పత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతం మందికిపైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే. తక్కువ వ్యయంతో ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించడంవల్ల పేదల ఆస్పత్రిగా బసవతారకం పేరు పొందింది. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్--పీఎం జే (పీఎం-జేఏవై)తోపాటు ఇతర ప్రభుత్వ ఆరోగ్య పథకాల పరిధిలోని లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది. అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో ఆస్పత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. ప్రస్తుతం సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలతోపాటు రేడియాలజీ, పాథాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, మెడికల్ ఫిజిక్స్, పరిశోధన మరియు అభివృద్ధి విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులు సేవలందిస్తున్నారు. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సుమారు 250మంది వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తున్నారు.

**స్క్రీనింగ్ బస్ ద్వారా గ్రామాల్లో క్యాన్సర్ బాధితులకు సేవలు**

తల, మెడ, రొమ్ము, సర్వికల్, ప్రొస్టేట్ క్యాన్సర్లతోపాటు వివిధ అవయవాలకు సంబంధించిన క్యాన్సర్లకు సమగ్ర చికిత్సలను ఈ ఆస్పత్రిలో అందిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నొప్పి నివారణ, సంపూర్ణ సంరక్షణకు సేవలు అందించే ప్రత్యేక పాలియేటివ్ కేర్ యూనిట్‌ను ఆస్పత్రి నిర్వహిస్తోంది. చికిత్సతోపాటు బాధితులు, వారి కుటుంబ సభ్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే చర్యలను చేపడుతోంది. క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు, విస్తృత స్థాయి స్క్రీనింగ్ కార్యక్రమాలు జాతీయ ప్రాధాన్యతగా మారాలన్న లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను ఆస్పత్రి నిర్వహిస్తోంది. డిజిటల్ మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే సదుపాయాలు కలిగిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా వైద్య సేవలను ఆస్పత్రికే పరిమితం చేయకుండా గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల వద్దకే తీసుకెళ్తోంది. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వైద్య సేవలతో పాటు మానవత్వం, కరుణ, సేవాభావాన్ని మేళవిస్తూ క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్న బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, సేవా దృక్పథంతో కూడిన వైద్య రంగ సంస్థగా గుర్తింపు పొందింది. దాతృత్వం, వైద్య నిపుణుల ప్రతిభ, సమాజం వైపు నుంచి లభించే మద్దతు, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్‌పై సమర్థవంతమైన పోరాటం చేయవచ్చని ఈ సంస్థ తన 25 ఏళ్ల ప్రస్థానంతో చాటిచెప్పింది. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవలను అందించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించేలా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవాలను నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ సతీమణి బసవతారకం చివరి కోరిక మేరకు బసవ తారకం ఆస్పత్రిని నందమూరి తారక రామారావు మొదలు పెట్టగా... ఆయన వారసుడు.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆస్పత్రి నిర్వహణను పవిత్ర యజ్ఞంగా భావిస్తున్నారు. ఆస్పత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా బాలకృష్ణ ఆధ్వర్యంలో బసవతారకం ఆస్పత్రి పేదలకు మరిన్ని అత్యాధునిక సేవలను అందిస్తోంది. క్యాన్సర్ బాధితులకు అత్యాధునిక వైద్య సేవలను మానవత్వం, సేవాభావంతో అందిస్తూ దేశంలోనే గుర్తింపు పొందిన ఈ వైద్యసంస్థ రజతోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ నోవోటెల్‌లో నిర్వహించనున్నారు. నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు, ఆస్పత్రి సేవలతో అనుబంధం కలిగిన అతిథులు హాజరు కానున్నారు.

# ‘ఈగల్- 1972’ పోస్టర్ల ఆవిష్కరణ

## యోగాంధ్ర వేదికగా ఈగల్ సేవలకు సీఎం చంద్రబాబు ప్రశంసలు




విజయవాడ (చైతన్య రథం): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ‘యోగాంధ్రా’ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్, రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వ్యసనముక్త భారత అభియాన్ ప్రచార వాహనం ఝుండా ఊపి ప్రారంభించారు. అనంతరం ‘ఈగిల్-1972’ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈగల్ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా భద్రత, అవగాహన కార్యక్రమాల గురించి ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ ముఖ్యమంత్రికి వివరించారు. ఈగల్ సంస్థ చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలు, సేవలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఐజీపీ ఆకే రవికృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా సేవా కార్యక్రమాలను విస్తరించాలని సూచిస్తూ ఈగల్ బృందాన్ని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈగల్ ఎస్పీ స్వరూపా రాణి, హెడ్‌క్వార్టర్స్ డీఎస్పీ సింగయ్య, విజయవాడ ఈగల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర సహా ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఒక తల్లి జ్ఞాపకం నుంచి మొదలైన సేవాయజ్ఞం..

# లక్షల మందికి ప్రాణదానం



◆ క్యాన్సర్ బాధిత కుటుంబాలకు భరోసాగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ◆ 25 ఏళ్ల సేవా ప్రస్థానం

*కొన్ని కథలు కేవలం విజయాల గురించి ఉండవు..అవి మనిషితనం గురించి చెబుతాయి. కొన్ని సంస్థలు కేవలం భవనాలుగా కాదు..అవి ఒక గొప్ప ఆలోచనకు, ఒక సేవా సంకల్పానికి ప్రతిరూపాలుగా నిలుస్తాయి. అలాంటి ఒక మహోన్నతమైన సేవా గాథ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ది. ఒక కుటుంబం అనుభవించిన బాధ లక్షల కుటుంబాలకు ఓదార్పుగా మారింది. ఒక తల్లి ఎదుర్కొన్న కష్టం.. వేలాదిమందికి జీవించే ధైర్యాన్ని ఇచ్చింది. ఒక యువకుడిగా ఈ ప్రయాణాన్ని చూస్తుంటే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మనిషి వెళ్లిపోయినా వారి మంచి ఆలోచనలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి గొప్ప ఆలోచనకు నిదర్శనం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్.*

BASAVATARAKAM
INDO-AMERICAN

## ఒక తల్లి బాధ నుంచి పుట్టిన గొప్ప సంకల్పం

క్యాన్సర్ అనే మహమ్మారితో పోరాడుతూ ఎన్నో కుటుంబాలు పడుతున్న బాధను చూసిన తర్వాత శ్రీమతి నందమూరి బసవ తారకం గారి జ్ఞాపకార్థం భారతీయులకు అత్యాధునిక, అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ వైద్యం అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో ఈ మహత్తర సంస్థకు పునాది పడింది. ఆ రోజుల్లో క్యాన్సర్ చికిత్స అంటే సామాన్య ప్రజలకు అందని విషయం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు క్యాన్సర్ వస్తే వ్యాధితో పాటు ఆర్థిక భారం కూడా ఒక పెద్ద సమస్యగా మారేది. అలాంటి సమ యంలో "క్యాన్సర్ వచ్చిన ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందాలి. డబ్బు కారణంగా ఎవరి ప్రాణం పోకూడదు" అనే ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవా ప్రయాణం నేడు ఒక గొప్ప ఉద్యమంగా మారింది.



## ఎన్టీఆర్ గారి దూరదృష్టికి ప్రతీక


స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదు... ఆయన ఒక దార్శనికుడు. ప్రజల కోసం ఆలోచించడం, భవిష్యత్ తరాల కోసం పునాదులు వేయడం ఆయన స్వభావం. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ స్థాపన కూడా అలాంటి గొప్ప ఆలోచనలోంచే వచ్చింది. ఒక వ్యక్తి తన కుటుంబంలో ఎదురైన బాధను సమాజం లోని లక్షల మందికి ఉపయోగపడేలా మార్చడం అంటే అది సాధారణ విషయం కాదు. అదే నిజమైన నాయకత్వం. అదే నిజమైన మానవత్వం. ఎన్టీఆర్ గారు వేసిన ఆ పునాది నేడు వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలిచింది.

## 25 ఏళ్ల ప్రస్థానం..ఎన్నో జీవితాలకు వెలుగు

25 సంవత్సరాలు అంటే కేవలం ఒక కాల పరిమితి కాదు. అది ఎన్నో కన్నీళ్లకు ఓదార్పు ఇచ్చిన కాలం. ఎన్నో కుటుంబాలకు ధైర్యం ఇచ్చిన కాలం. ఎన్నో ప్రాణాలను కాపాడిన కాలం. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ గత పాతికే ళ్లుగా క్యాన్సర్ చికిత్సలో అత్యున్నత ప్రమాణాలతో సేవలు అందిస్తోంది. మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, చిన్నారుల క్యాన్సర్ చికిత్స వంటి విభాగాల్లో ఆధునిక వైద్యసేవలు అందిస్తూ ముందుకు సాగుతోంది. అంతేకాదు క్యాన్సర్ పరిశోధన, వైద్యశిక్షణ, అంతర్జాతీయ స్థాయి సహకారాల్లో కూడా ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఒకవైపు చికిత్స..మరోవైపు అవగాహన..ఇంకోవైపు పరిశోధన... ఈ మూడురంగాల్లోనూ ఈ సంస్థ తనదైన ముద్ర వేసుకుంది.

## రోగికి వైద్యం మాత్రమే కాదు..ధైర్యం కూడా

క్యాన్సర్ అంటే కేవలం ఒక వ్యాధి కాదు. అది ఒక కుటుం బానికి వచ్చే పరీక్ష. ఒక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నప్పుడు...ఆ కుటుంబం మొత్తం మానసికంగా బాధపడుతుంది. అలాంటి సమయంలో ఒక మంచి వైద్యసేవతో పాటు ఒక మంచి మాట




కూడా ఎంతో అవసరం. బసవతా రకం హాస్పిటల్ ప్రత్యేకత అదే. ఇక్కడికి వచ్చే రోగిని కేవలం ఒక కేసుగా చూడరు. ఒక మనిషిగా చూస్తారు. ఒక కుటుంబసభ్యుడిగా చూస్తారు. అందుకే ఈ సంస్థకు ప్రజల్లో అంతటి నమ్మకం ఏర్పడింది.

## బాలకృష్ణ గారి సేవా బాధ్యత

ప్రస్తుతం ఈ సంస్థకు నాయకత్వం వహిస్తున్న నందమూరి బాలకృష్ణ గారు తన తండ్రి ఎన్టీఆర్ గారి ఆశయాలను కొనసాగి స్తున్నారు. ఒక వైపు కళా రంగంలో కోట్లాది మంది అభిమానులను సంపాదిం చుకున్న ఆయన..మరోవైపు సేవా రంగంలో కూడా తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఒక గొప్ప వారసత్వం అంటే కేవలం పేరు కాదు..ఆ పేరుకు తగ్గట్టుగా బాధ్యతను మోసుకెళ్లడం. ఎన్టీఆర్ గారు ప్రారంభించిన సేవా సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్ల



డం ద్వారా బాలకృష్ణ గారు ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.

## సేవకు సరిహద్దులు ఉండవు

ఈ సంస్థ గొప్పతనం ఏమిటంటే ఇక్కడ సేవకు కులం లేదు. .మతం లేదు..ప్రాంతం లేదు. ఆర్థికస్థితి అడ్డంకి కాదు. అవసరం ఉన్న ప్రతిఒక్కరికీ అత్యుత్తమ వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పని చేస్తోంది. ఇదే ఒక గొప్ప సేవా సంస్థ లక్షణం.

## యువత నేర్చుకోవాల్సిన గొప్ప పాఠం

ఈ రోజుల్లో మనం విజయాన్ని ఎలా కొలుస్తు న్నాం? పేరు ఎంత వచ్చింది? డబ్బు ఎంత సంపాదిం చాం? ఎంత గుర్తింపు వచ్చింది? అని చూస్తాం. కానీ నిజమైన విజయం అంటే మన వల్ల ఇంకొకరి జీవితం లో ఎంత మార్పు వచ్చింది అనేదే. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఈ విషయాన్ని మనకు గుర్తు చేస్తుంది. ఒక మంచి ఆలోచన..ఒక మంచి సంకల్పం..ఒక మంచి నాయకత్వం... ఇవి కలిస్తే సమాజాన్ని మార్చగలవు.

## అమరావతి వైపు మరో అడుగు

సేవా పరిధిని మరింత విస్తరించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, పరిశోధనకు సంబంధించిన విస్తరణ కార్యక్రమాలు చేపట్టడం మరో గొప్ప ముందడుగు. ప్రజలకు వైద్యం వారి దగ్గరికి చేరాలి అనే లక్ష్యంతో ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఇది కేవలం ఒక ఆసుపత్రి అభివృద్ధి కాదు..ఇది ఆరోగ్య రంగంలో ఒక కొత్త ఆశకు నాంది.

## ఒక తల్లి ఆశయం..కోట్ల మందికి ఆశీర్వాదం

బసవతారకం గారి పేరు ఈ రోజు ఒక ఆసుపత్రి పేరు మాత్రమే కాదు. అది ఒక సేవాభావానికి




ప్రతీక. ఎన్టీఆర్ గారి దూరదృష్టి...బసవతారకం గారి జ్ఞాపకం...బాలకృష్ణ గారి సేవా సంకల్పం...ఈ మూడు కలిపి ఒక గొప్ప మానవతా ఉద్యమంగా మారాయి. ఒక కుటుంబం అనుభవించిన బాధ..నేడు లక్షల కుటుంబాలకు భరోసాగా మారింది. ఒక తల్లి పేరు నేడు వేలాది మందికి జీవిత ఆశగా నిలిచింది. 25 ఏళ్ల ఈ మహోన్నత ప్రయాణానికి హృదయ పూర్వక అభినందనలు. మరిన్ని సంవత్సరాలు మరెన్నో జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా రజతోత్సవ శుభాకాంక్షలు.









- శశికుమార్,
తెలుగుదేశం సైనికుడు

చైతన్యరథం

# బాబా రాందేవ్‌తో పోటాపోటీగా లోకేష్!



ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆసక్తికర దృశ్యం కనిపించింది. ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ మార్గదర్శకత్వంలో మంత్రి నారా లోకేష్ యోగాసనాలు సాధన చేశారు. బాబా రాందేవ్ చూపించిన ప్రతి ఆసనాన్ని ఉత్సాహంగా చేస్తూ, ఎక్కడా తగ్గకుండా లోకేష్ పాల్గొనడం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఎప్పుడూ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం పరుగులు పెట్టే లోకేష్.. ఈరోజు ఆరోగ్యకరమైన జీవన విధానానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ యోగాతో స్ఫూర్తినిచ్చారు. నాయకుడంటే కేవలం మాటలు చెప్పడం కాదు... తాను ఆచరించి చూపించడంలోనూ ముందుండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ఇచ్చారు మంత్రి లోకేష్

## ప్రపంచానికి దేశం అందించిన కానుక యోగా

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. యోగా అనేది భారతదేశ నాగరికతలో, జీవన విధానంలో ఒక అంతర్భాగమని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక అమూల్యమైన కానుక యోగా అని అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పోస్టు పెట్టారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యత, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవన విధానంగా స్వీకరించి, దానిని తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తాను చిన్న వయసులోనే యోగా ప్రయాణాన్ని ప్రారంభించానని ప్రస్తావించారు. తన మనస్సు అనేక ప్రశ్నలతో నిండి ఉన్న సమయంలో, యోగా తనకు కేవలం సమాధానాలనే కాకుండా, తన ప్రయాణాన్ని సమగ్రంగా ప్రభావితం చేసిన స్పష్టతను, అంతర్గత పరిపక్వతను కూడా అందించిందని తెలిపారు. క్రియా, అష్టాంగ యోగాలు, 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వారి సుదర్శన క్రియ వంటి అభ్యాసాలు ఇప్పటికీ తన దైనందిన జీవితంలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయని వివరించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపును తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశేషంగా కృషి చేశారని తెలిపారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకునేలా ప్రధాని మోదీ దూరదృష్టితో కూడిన చొరవ చూపించారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మనిషి ఆరోగ్యానికి గొప్ప వరం యోగా

***జీవన శైలిలో యోగా ఒక భాగం కావాలి: హోం మంత్రి వంగలపూడి అనిత***



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రపంచానికి మక దేశం అందించిన గొప్ప కానుక యోగా అని, మనిషి ఆరోగ్యానికి యోగా ఒక వరం లాంటిదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విశాఖ బీచ్ రోడ్డులోని సాగరిక ఫంక్షన్ హాలులో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకున్నామని వివరించారు. ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో అధికారులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యంగా జీవించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతేడాది విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యోగాసనాలు వేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని హోం మంత్రి అనిత వివరించారు.

గత నెల రోజులుగా విశాఖపట్నం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ ఎక్స్-సర్వీస్‌మెన్ థీమ్‌తో నేవీ సహకారంతో ఈ యోగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు పాలనా యంత్రాంగం భాగస్వామ్యం అయిందని అన్నారు. ఇందులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఏయూతోపాటు పలు సంస్థలు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాయని వివరించారు. రుషి కొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన ప్రధాన కార్యక్రమాన్ని వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చామని చెప్పారు.

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏయూ వీసీ జీపీ రాజశేఖర్, డి.ఎఫ్.ఓ. రవీందర్ ధామా, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, వెంకట రత్నం ఇతర అధికారులు, యోగా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, సాధారణ పౌరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# భవిష్యత్‌పై బెంగతోనే వైసీపీ కాపు నేతల ఏడుపులు

- **ఆత్మీయ సమావేశాల తీరుపై మంత్రి కందుల దుర్గేష్ నిప్పులు**
- **పిఠాపురంలో అడ్రస్ గల్లంతయిందని వంగా గీతకు ఫ్రస్టేషన్**
- **పదవులు పోయాక, ప్రజలు ఛీత్కరించాక ఏ ముఖం పెట్టుకుని ఈ హడావుడి?**
- **మీ స్వార్థ రాజకీయాల కోసం కాపు సమాజాన్ని వాడుకోవాలని చూస్తే... తస్మాత్ జాగ్రత్త**
- **జగన్ రెడ్డికి దమ్ముంటే పులివెందుల కోట దాటి వేరే నియోజకవర్గంలో పోటీ చేయగలడా**

రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ కాపు నేత, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు సమావేశం ఒక ఆత్మీయ సమావేశం కాదని, అది జగన్ రెడ్డి ఐదేళ్ల తుగ్లక్ పాలనలో కాపు కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, సమాజానికి ద్రోహం చేశాక... రేపు మనకు పుట్టగతులు ఉంటాయా, మన రాజకీయ భవిష్యత్తు ఏంటి.. అని భయంతో ఏడుస్తూ చేసుకుంటున్న 'ఆత్మావలోకన' సమావేశం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. రాజమహేంద్రవరంలోని హుకుంపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ నేతల కపట నాటకాలపై మంత్రి దుర్గేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పిఠాపురంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతిలో ఘోరంగా ఓడిపోయిన ఫ్రస్టేషన్ భరించలేకే వంగా గీత ఆ సమావేశంలో కూటమి ప్రభుత్వంపై, మా నాయకుడు పవన్ కళ్యాణ్ పై విషం చిమ్మారని దుయ్యబట్టారు. పిఠాపురంలో అడ్రస్ గల్లంతైందనే బాధే ఆవిడ మాటల్లో కనిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఎక్కడినుండైనా పోటీ చేసే హక్కు, స్వేచ్ఛ జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఉన్నాయి. పిఠాపురం శ్రీపాద వల్లభుడిపై ఉన్న భక్తితో, ఆ ప్రాంతాన్ని వందల కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతోనే ఆయన అక్కడ పోటీ చేసి చారిత్రాత్మక విజయం సాధించారు. మరి మీ జగన్ రెడ్డికి అంత దమ్ముంటే...కేవలం పులివెందుల కోటకే ఎందుకు పరిమితమయ్యాడు? వేరే నియోజకవర్గం నుండి పోటీ చేసే సాహసం ఎందుకు చేయలేకపోయాడో వైసీపీ కాపు నేతలు సమాధానం చెప్పాలి అని మంత్రి దుర్గేష్ నిలదీశారు.

**కాపు యువతను ముంచేసిందెవరు?**



గతంలో టీడీపీ-జనసేన హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా విదేశీ విద్యకు ఇతోధికంగా నిధులు ఇచ్చి ఎంతోమంది యువతను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దింది నిజం కాదా అని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. మరి తరువాత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ కార్పొరేషన్‌ను ఎందుకు నిర్వీర్యం చేశారు? నిధులు ఆపేసి, కాపు కళ్యాణ మండపాల నిర్మాణాలను నిలిపివేసి, విదేశీ చదువులకు వెళ్లిన విద్యార్థులను నడిరోడ్డుపై పడేసి నానా అవస్థలు పెట్టినందుకు వైసీపీ నేతలు కాపు సమాజానికి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. నాడు కాపు యువత భవిష్యత్తును నడిసముద్రంలో ముంచేసిన మీకు... నేడు కులాల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని మంత్రి దుర్గేష్ నిప్పులు చెరిగారు.

విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఉంది కాబట్టే, ఆ కుటుంబం ప్రభుత్వాన్ని సంప్రదించి నమ్మకం వ్యక్తం చేసిందన్నారు. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విచారణ జరిపిస్తూ సీఐని సస్పెండ్ చేశాం. తూర్పుగోదావరి ఎస్పీని స్పెషల్ ఆఫీసర్‌గా పెట్టి ఎంక్వైరీ చేయిస్తున్నాం. చట్టం ముందు ఎవరైనా ఒకటే... తప్పు చేసిన వాడు ఎంతటివాడైనా సరే చట్టం నుండి తప్పించుకోలేడని స్పష్టం చేశారు.

నాడు శ్రీకాళహస్తిలో కొట్టె సాయిపై వైసీపీ అరాచక శక్తులు దాడులు చేస్తే, ఈ రోజు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ఏ ఒక్క వైసీపీ కాపు నేత అయినా కనీసం పరామర్శకు వెళ్ళారా? అని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. ఆ రోజు రక్షకుడిగా నిలబడింది ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే! తిరుపతి వెళ్లి జిల్లా ఎస్పీతో మాట్లాడి, సాయికి ధైర్యం చెప్పడమే కాకుండా... ఇవాళ అధికారంలోకి రాగానే ఆ సామాన్య కార్యకర్త అయిన కొట్టె సాయిని శ్రీకాళహస్తి టెంపుల్ ఛైర్మన్‌గా నియమించి అందలం ఎక్కించారు. అది సాయి ఒక్కడికే కాదు- యావత్ జనసేన శ్రేణులకి మా అధ్యక్షుడు ఇచ్చిన ధైర్యం. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏనాడైనా ఒక సామాన్య కార్యకర్తకు ఈ స్థాయి పదవి ఇచ్చి గౌరవించాడా? వైసీపీ అంటే కార్యకర్తలను వాడుకుని వదిలేసే రకం... జనసేన అంటే నాడు గాయపడ్డ కార్యకర్తను గుండెలకు హత్తుకుని పదవులిచ్చే నైతిక చరిత్ర అని పేర్కొన్నారు.

దేశం, సమాజం బాగుండాలి... నన్ను కులాల చట్రంలో బంధించవద్దు.. అని ఢిల్లీలో పవన్ కళ్యాణ్ చెప్పిన ఉన్నతమైన మాటలను తమ స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ నేతలు వికృతంగా చిత్రీకరిస్తున్నారు. దేశం, సమాజం బాగుండాలనుకునే నాయకుడిని కులాల చట్రంలో బంధించాలని చూస్తే... ఆ చట్రాన్ని బద్దలు కొట్టే మొదటి దెబ్బ కాపు యువతే వేస్తుంది, గుర్తుపెట్టుకోవాలని మంత్రి దుర్గేష్ సవాల్ విసిరారు.

ఐదేళ్లపాటు అధికారంలో ఉండి సొంత కాపు కులానికి అన్యాయం జరుగుతుంటే కళ్లప్పగించి చూసిన చేతకాని వ్యక్తులు ఇప్పుడు కాపు కులం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు జగన్ రెడ్డి కాపు కార్పొరేషన్‌ను ఖూనీ చేస్తుంటే నోళ్లు కుట్టేసుకుని పడి ఉన్న మీరు... ఇవాళ పదవులు పోయాక, ప్రజలు ఛీత్కరించుకున్నాక ఏ ముఖం పెట్టుకుని ఈ హడావిడి చేస్తున్నారు? మీ స్వార్థ రాజకీయాల కోసం కాపు సమాజాన్ని వాడుకోవాలని చూస్తే... ఈసారి కాపు యువత తోలు వలిచి చేతిలో పెడుతుంది, జాగ్రత్త అని మంత్రి కందుల దుర్గేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# యోగా మన సంస్కృతిలో భాగమైన గొప్ప సంపద

### యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం, మన జీవితంలో భాగం కావాలి : కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం (చైతన్యరథం): యోగా భారతీయ సంస్కృతిలో భాగమైన గొప్ప సంపదగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం చింతపల్లి సూరన్న నగర్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్, రామచంద్రపురం ఆర్డీవో సరళావతి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు పాల్గొన్నారు. యోగా సాధనలో పాల్గొన్న అనంతరం యోగా ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన యోగాను ప్రపంచ దేశాలు స్వీకరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం ద్వారా భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించిందన్నారు. రామచంద్రపురంలో కోటి రూపాయల వ్యయంతో శివాలయం పార్క్ అభివృద్ధి చేస్తున్నామని, పార్కులో యోగా, మెడిటేషన్ హాల్, మహిళల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలి కారణంగా ఒత్తిడులు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి సూచించారు. యోగా ద్వారా శరీరం దృఢంగా, మనస్సు ప్రశాంతంగా, ఆలోచనలు సానుకూలంగా మారుతాయని చెప్పారు. ఆరోగ్యంగా ఉందాం – ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం అనే లక్ష్యంతో యువత, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు యోగాను ఆచరించాలని




పిలుపునిచ్చారు.

ఆర్డీవో సరళావతి, మున్సిపల్ కమిషనర్ కేవీవీఆర్ఆర్ రాజు మాట్లాడుతూ యోగా అనేది ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది అని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేసుకోవడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ పెరుగుతాయని పేర్కొన్నారు. యోగా మన సంస్కృతిలో భాగమైన గొప్ప సంపద అని, దానిని ప్రతి కుటుంబం ఆచరించాలని సూచించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ శ్రేయస్సు కూడా సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. యోగా మన జీవితంలో భాగమై, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి ఎంపీ చింతకాయల విజయ్ నివాళులు




న్యూఢిల్లీ (చైతన్యరథం): టీడీపీ రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ ఆదివారం ఢిల్లీలోని రాజ్ ఘాట్‌ను సందర్శించి, జాతిపిత మహాత్మా గాంధీ సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ చేసిన త్యాగం, ఆయన నిజాయితీ, అహింసా మార్గాలు ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ ఆదర్శనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఆ పవిత్ర స్థలంలో కాసేపు గడిపిన అనంతరం దేశానికి సేవ చేయాలనే బాధ్యత, పట్టుదల తనలో మరింత ఇనుమడించాయని ఎంపీ విజయ్ పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం నిజాయితీగా పనిచేయాలని, దేశ అభివృద్ధిలో తన వంతు క్రియాశీలక పాత్ర పోషించాలని మరోసారి దృఢంగా నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పర్యటన కేవలం ఒక సాధారణ సందర్శన మాత్రమే కాదని, మన బాధ్యతలను నిరంతరం గుర్తుచేస్తూ, సేవా మార్గంలో ముందుకు నడిపించే ఒక గొప్ప అనుభూతి అని ఆయన అభివర్ణించారు.

## పేదల విద్య, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేస్తుంటే..వైసీపీ ఓర్వలేకపోతోంది : మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో 92 మంది లబ్ధిదారులకు రూ.95.82 లక్షలు విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రెండేళ్ల కూటమి పాలనలో కొండపి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1856 మందికి 15.25 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల్ని పంపిణీ చేశామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష. పేదల విద్య, వైద్యం ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పి 4 తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేస్తుంటే..వైసీపీ ఓర్వలేక రాష్ట్రంలో శవ, కుల రాజకీయాలు చేస్తోంది. వైసీపీ ఓ విషవృక్షం, ప్రజలు దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి, లేకుంటే రాష్ట్రానికి ప్రమాదకరమని మంత్రి డోలా అన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించిన బందరు యువకుడు

### హార్ట్ ఫుల్‌నెస్ ప్రీమియర్ లీగ్ రన్నర్ అప్‌గా నిలిచిన రామచంద్ర: అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు కంది శ్యామలాదేవి మనుమడు శ్రీతేజ ప్రమోద రామచంద్ర జాతీయ స్థాయిలో నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ ప్రీమియర్ లీగ్ లో రన్నర్ అప్ గా నిలవడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నీలో రన్నర్ అప్ గా నిలవడం సంతోషంగా ఉంది ఈ సదర్భంగా మంత్రిని కలిసిన ప్రమోద రామచంద్రను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేకమైన దృష్టి పెట్టిందన్నారు. క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. మచిలీపట్నంలో సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి జాతీయ స్థాయిలో రాణించడం అభినంద



నీయం. రామచంద్రకు ప్రభుత్వం తరపున ప్రత్యేక శిక్షణ అందించేందుకు తోడుగా ఉంటానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## యోగాంధ్ర విజయానికి అధికార యంత్రాంగం విశేష కృషి

**- అధికారులు, ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు**

**- ఇతర రాష్ట్రాలకు ఏపీ స్ఫూర్తిగా నిలిచిందని వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): కృష్ణానది తీరాన విజయవాడలో ఆదివారం నిర్వహించిన చారిత్రాత్మక యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడంలో అధికార యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. కార్యక్రమం కోసం శ్రమించిన వైద్యారోగశాఖ, ఆయుష్, ఇతర అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, కట్టుదిట్టమైన ఏర్పాట్లు, శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్లే కార్యక్రమం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు.

కార్యక్రమ నిర్వహణలో అధికారులు, ఉద్యోగులు చూపిన నిబద్ధత,



క్రమశిక్షణ, సేవాభావం ప్రశంసనీయమని అన్నారు. ఇదే సమయంలో జిల్లాలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని చెప్పారు. కోటి ఏడు లక్షల మంది ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి యోగాసనాలు వేయటం అద్భుత విషయం అన్నారు.

2025లో మాదిరిగానే 2026లోనూ యోగాశీర్ర కార్యక్రమాల నిర్వహణలో ఏపీ రాష్ట్రం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఇది తనను ఎంతగానో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు

## నెల్లూరులో విద్యా విప్లవం



### కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో కార్పొరేట్ పాఠశాలలను మించిన రీతిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ అన్నారు. విద్యావ్యవస్థలో మంత్రి నారా లోకేష్ తెస్తున్న విప్లవాత్మక మార్పుల్లో భాగంగా నెల్లూరు నగరంలోని మూలాపేట బాలికోన్నత పాఠశాలను 20 కోట్ల సీఎస్సార్ నిధులతో డిఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. స్కూల్ ఆధునీకరణ పనులను, అత్యాధునిక ప్లే గ్రౌండ్‌ను మంత్రి నారాయణ ఆదివారం స్వయంగా పరిశీలించి, దాతలను అభినందించారు. అనంతరం డిఈఓ బాలాజీరావు, ఉపాధ్యాయులతో అడ్మిషన్లపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సొంతనిధులు, సీఎస్ఆర్ ఫండ్స్ తో ప్రభుత్వ స్కూల్స్ ను ఆధునీకరిస్తుంటే అవినీతి జరిగిపోతోందని వైఎస్ఆర్సిపి నేతలు మాట్లాడటం హాస్యాస్పదమని మండిపడ్డారు. గత ప్రభుత్వం మూసేసిన విఆర్సీ స్కూల్‌ను తెరిపించి 1100 మంది పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. అదే తరహాలో మూలాపేట స్కూల్‌లో తొలి విడతగా 24 వేల చదరపు అడుగుల నిర్మాణం పూర్తి చేసి, ఈ ఏడాది నుంచే నర్సరీ నుండి 10వ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. పీ-4 విధానం ద్వారా పేద పిల్లలకు నాణ్యమైన విద్యనందిస్తుంటే ఓర్వలేక వైఎస్సార్సీపీ కుట్రలు, విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. నారాయణ విద్యాసంస్థల కంటే మెరుగ్గా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతానని, మరో 13 పాఠశాలలను కూడా అభివృద్ధి చేసి విద్యావ్యవస్థలో నెల్లూరును దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెడతానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ నందన్, డిఈఓ బాలాజీ రావు, ఎంఈఓ తిరుపాలయ్య, సర్వశిక్ష అభయాన్ పీడీ సుబ్బయ్య, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్

## విజయనగరం ఎంపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వెల్లడి



విజయనగరం (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం ఎచ్చెర్ల నియోజకవర్గం,రణస్థలం మండలం, కోటపాలెం గ్రామంలో ప్రజల సమస్యలపై"ప్రజా దర్బార్" నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతలను స్వీకరించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఎంపీ రిఫరెన్స్ ద్వారా ఆర్థిక భద్రత నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు వచ్చిన మొత్తం రూ. 7,54,649/– రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈరోజు వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.



# మన గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలు

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, పల్లా శ్రీనివాసరావు

గాజువాక (చైతన్యరథం): శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, పల్లా శ్రీనివాసరావు కోరమాండల్ సంస్థ సీఎస్సార్ నిధులతో గాజువాక హైస్కూల్ రోడ్డులో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతలో పఠనాభిరుచిని పెంపొందించడంతో పాటు విజ్ఞానాన్ని విస్తరించేందుకు గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కోరమాండల్ సంస్థకు అభినందనలు తెలిపారు.



# విజయనగరంలో ఘనంగా యోగాంధ్ర

## పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే విజయలక్ష్మీ గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర– 2026 కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజయనగరం జిల్లా కేంద్రం బాలాజీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విజయనగరం శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు, జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి, ఎస్పీ దామోదర్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ గారు మాట్లాడుతూ ప్రథమంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వమని పేర్కొన్నారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యంలోకి తీసుకువచ్చి, ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవానికి గుర్తింపు తీసుకువచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చిరస్మరణీయమన్నారు. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "యోగాంధ్ర"కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టారన్నారు. యోగాను ప్రతి ఇంటికి చేరవేసే దిశగా విశేష కృషి చేస్తున్నారని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ ఒక శక్తివంతమైన సాధనమని ఆయన విశ్వసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలియజేశారు. యోగా మన శరీరానికి బలం, మనసుకు ప్రశాంతత, జీవితానికి క్రమశిక్షణను అందిస్తుందన్నారు.

నేటి వేగవంతమైన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాచరణతో యోగాంధ్ర గొప్ప విజయాన్ని సాధించి, ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ప్రతి పౌరుడు యోగా ఆచరించి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని జీవితంలో సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# బెజవాడలో ఘనంగా యోగా డే

విజయవాడ (చైతన్యరథం): మన దేశ ప్రాచీన వారసత్వ సంపద యోగా అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం యోగ సాధన చేయడం ద్వారానే తాను ఆరోగ్యంగా ఉన్నానని ఎల్లప్పుడు చెబుతుంటారని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని పటమట నల్లూరి వారి కల్యాణ మండపంలో, ఎన్ఎస్ఎం కళ్యాణ మండపంలో శంకర యోగాలయ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ యోగాంధ్ర కార్యక్రమములో హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎం స్కూల్లో శంకర యోగాలయ ఆధ్వర్యంలో యోగాను నేర్పడమే కాకుండా సాధకులతో నిత్యం యోగాసనాలు చేయించడం చాలా అభినందనీయమన్నారు. మన దేశ సంపద యోగా అని, యోగా గొప్పతనానిన ప్రపంచ దేశాలు గుర్తించి నేడు సాధన చేస్తున్నారని పేర్కొన్నారు. మందుల కంటే మిన్నగా పని చేసేది యోగా అని వైద్యులు చెప్పడమే కాకుండా తమ ఆసుపత్రికి వచ్చిన వారితో యోగ సాధన చేయమని సూచిస్తున్నారని చెప్పారు. మన పూర్వీకులు మన యోగా సాధనతోనే వంద సంవత్సరాలకు పైగానే జీవించారన్నారు. అంత ప్రాముఖ్యమైన యోగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది ఎంతో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఏడాది వైజాగ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు అతిధిగా వచ్చారని, ఈ ఏడాది యోగా గురువు రామ్‌దేవ్ బాబా వచ్చి చక్కటి యోగ సాధన చేయించారని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి దగ్గరకు తీసుకువెళ్ళి ఆరోగ్యంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలందరూ ఆహ్వానించాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలోని ప్రతి పట్టణం, గ్రామంలో నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శ్రీదేవి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిన రోజు నుంచి ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాను నిత్యం జీవితంలో భాగస్వామం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన చేసి సత్ఫలితాలను పొందాలని సూచించారు.



రణస్థలం మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు లంక శ్యామ్ అధ్యక్షతన, కోటపాలెం టిడిపీ సీనియర్ నాయకులు, సర్పంచ్ ప్రతినిధి సుంకర ధనుంజయ రావు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశానికి హాజరవుతన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు





# ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

## ముఖ్య అతిథిగా మాజీ మేయర్ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్

కాకినాడ (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం స్థానిక గాంధీనగర్ పార్కులో "సురేష్ యోగా టీమ్"ఆధ్వర్యంలో యోగా ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్ పాల్గొన్నారు. వందలాది మంది ఉత్సాహంగా పాల్గొని ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాలను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్ తెలియజేశారు. "యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు; అది మనస్సును, శరీరాన్ని ఏకం చేసే ఒక సాధనం. 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం ' అనే ఈ ఏడాది థీమ్ అందరికీ వర్తిస్తుంది. యోగాను మన దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకుని, ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం."అని పావని పిలుపునిచ్చారు. "ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే మన లక్ష్యం. 'యోగాంధ్ర-2026' మరియు 'ఇంటింటికీ యోగా' కార్యక్రమాల ద్వారా యోగాను ప్రతి ఒక్కరికీ చేరువ చేస్తున్నాం.

సాంకేతికతతో పాటు ఆధ్యాత్మికత, యోగా తోడైతేనే సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతత సిద్ధిస్తాయి అని సుంకర పావని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సురేష్ యోగా టీమ్ ప్రతినిధులకు పాల్గొన్న వారందరికీ, యోగా ప్రేమికులకు సుంకర పావని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం!

## విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని హామీ

విజయవాడ (చైతన్యరథం): మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. పాతపాడు వద్ద నిర్మించనున్న తబ్లీగీ జమాత్ రాష్ట్ర కార్యాలయం, మసీదు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావలసిందిగా తబ్లీగీ జమాత్ ప్రతినిధులు ఆదివారం ఎంపీ కేశినేని చిన్ని ని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో తబ్లీగీ జమాత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అక్బర్, జమాత్ పెద్దలు అహ్మద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యాలయం, మసీదు నిర్మాణం వివరాలను ఎంపీకి తెలియజేస్తూ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందని అన్నారు."ప్రతి వర్గం అభివృద్ధే తన్క్ లక్ష్యం అనీ మైనారిటీలకు తన అండదండలు ఎప్పుడూ ఉంటాయి" అని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) స్పష్టం చేశారు. మైనారిటీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తన కార్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. మతాలకు అతీతంగా ప్రజలందరికీ సేవ చేయడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే సమాజంలో సోదరభావం, సామరస్యం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మత, సామాజిక సంస్థలు ప్రజల్లో మంచి విలువలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. తబ్లీగీ జమాత్ చేపడుతున్న కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించిన అనంతరం, కార్యక్రమానికి తన వంతు సహకారం అందించడంతో పాటు కార్యక్రమం లో పాల్గొంటానని ఎంపీ చిన్ని హామీ ఇచ్చారు.ఎంపీ చిన్ని సానుకూల స్పందనపై తబ్లీగీ జమాత్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, మైనారిటీల పట్ల ఆయన చూపుతున్న ఆదరణ, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు తమీం అన్సార్, ఇర్ఫాన్, హబీబ్ తదితర నాయకులు పాల్గొన్నారు



# భారత ప్రాచీన వారసత్వ సంపద యోగా



## ఏపీ ఐడీసీ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని

విజయవాడ (చైతన్యరథం): సంపూర్ణ ఆరోగ్యానికి అనుదినం యోగా సాధన ఉత్తమ మార్గమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం విజయవాడ లోని ఇందిరా గాంధీ మున్సిపాలిటీ స్టేడియం లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి 6:45 గంటల వరకు జరిగిన యోగా సాధన కార్యక్రమంలో ఆమె ఉత్సాహంగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో 2000 మంది వరకు మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ హ్యాపీ, హెల్తీ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యోగాంధ్ర కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి!

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రత్యేక కార్యక్రమ ముగింపు సభలో కేంద్రమంతుల పిలుపు



పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతిలో 100వంద రోజులు, 100 గ్రామాలు ముగింపు కార్యక్రమం కూటమి విజయోత్సవ సభను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు రామ్మోహన నాయుడు , పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. అమరావతి బస్టాండ్ సెంటర్ నుండి ఆలయం వద్ద నున్న సభా ప్రాంగణం వరకు జరిగిన భారీ ర్యాలీలో రాజ్య సభ సభ్యులు భాష్యం రామకృష్ణ, ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఒక వినూత్న కార్యక్రమానికి భాష్యం ప్రవీణ్ శ్రీకారం చుట్టారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కరించారన్నారు. ఎప్పుడొచ్చామన్నది ముఖ్యం కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నదే ముఖ్యమని ఐదేళ్ళ రౌడీయిజాన్ని రాజకీయం అన్నారని వైసీపీ నేతలపై విరుచుకుపడ్డారు. జగన్ సాగు నీరు ఇవ్వలేదుగాని లక్ష రూపాయల కల్తీ మద్యం ఇచ్చారని ఎద్దేవా చేశారు.

రెండు సంవత్సరాలలో ఇంత అభివృద్ధి చేసి చూపించామని వచ్చే మూడేళ్ళలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. భాష్యం ప్రవీణ్ కు టిడిపిలో ఉజ్వలమైన భవిష్యత్ ఉందని మరో కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడుపేర్కొన్నారు. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు పూనకం వస్తుందని

ఎన్నికల సభ కంటే ఉత్సాహంగా రెండేళ్ళ విజయోత్సవ సభ జరిగిందని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనలో ఎలాంటి అంధకారం ఉందో అటువంటి అంధకారమో జగన్ పాలనలో చవి చూశామన్నారు.

దేశంలో ఏపిలో మాత్రమే భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రెండేళ్ళలో ఏం చేశామో పుస్తకం వేసి మరి చర్చకు రమ్మంటున్నామని సవాల్ విసిరారు. చంద్రబాబును అరెస్ట్ చేసి గొడ్డలి పార్టీ భూస్థాపితం అయ్యే తప్పుడు బటన్‌ను జగన్ నొక్కాడన్నారు. మరొక ముప్పై ఏళ్ళపాటు కూటమీ ఉండేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఐదేళ్లు చేయలేని పనులన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిందని 25 ఏళ్ల పాటు భాష్యం ప్రవీణ్ ఎమ్మెల్యేగా కొనసాగాలన్న ఎమ్మెల్యేలు అరవిందబాబు, జూలకంటి




బ్రహ్మానందరెడ్డి. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులతో మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం



# ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు



## పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్వీఎస్ ఒ వీవీకే కళ్యాణ మండపంలో శ్రీ సాయి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య యోగాసనాలు వేసి కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అప్పన పిచ్చయ్య, హనుమంతరావు, అప్పన భాస్కరరావు, ప్రవల్లిక శ్రీను, రవి మాస్టరు, కొలపల్లి పద్మ, నంబూరి రూప యోగా శిక్షకులు, యోగా సాధకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): ఉయ్యూరులోని ఏజీఎస్జీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ , పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన ్తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.



# ఉత్తమ జీవనవిధానం యోగా

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దేశం మేరకు గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా గ్రామంలోని కమ్యూనిటీ హాలు లో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో మాస్టర్ ట్రైనర్ సి.హెచ్.ఓ పి.తేజస్విని యోగ ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ యోగ కేవలం వ్యాయామం కాదు...శరీరం, మనస్సు,ఆత్మ మధ్య సముతుల్యతను పెంపొందించే జీవన విధానం అని ప్రతిరోజు కొంతసేపు యోగ సాధనకు కేటాయించి ఆరోగ్యకరమైన ప్రశాంత జీవితానికి నాంది పలుకుదామని పిలుపునిచ్చారు. నేటి అవగాహన రేపటి ఆరోగ్యవంతమైన సమాజానికి బాటలు వేస్తుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 సంవత్సరాల వయస్సులో యోగ గురువు బాబా రామ్ దేవ్‌తో కలిసి యోగ అభ్యసనంలో భాగంగా వివిధ ఆసనాలను సునాయాసంగా చేయడం యువతీ యువకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరిచేరదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎన్నారై తుమ్మల రాంబాబు, మాజీ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, పిఏసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణకాంత్, ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ గుమ్మడి జాస్మిన్, ఏఎన్ఎమ్ ఎమ్.జాస్మిన్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలి

## రేమల్లెలో ఎస్ఐఆర్‌ను పరిశీలించిన టీడీపీ నాయకులు

బాపులపాడు (చైతన్యరథం): మండలంలోని రేమల్లె గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని రేమల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ పరిశీలనలో టీడీపీ క్లస్టర్ నెంబర్ 7 ఇంచార్జి కలపాల కుమార్, యూనిట్ కన్వీనర్ గుడివాడ విజయానందు, గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ూ×= కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





# యోగా ఆరోగ్యానికి ఆలంబన

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): యోగా ఆరోగ్యానికి ఆలంబన అని, ఈ విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.యోగా కేవలం శారీరక శ్రమ కాదనీ జీవనశైలి వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుందనీ ఆయన ఉద్ఘాటించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా డే వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. బాస్కెట్‌బాల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక యోగాసనాల కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, క్రీడాకారులు, పుర ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే రాము సామూహిక యోగాసనాలు వేసి యోగా ప్రాధాన్యతను చాటిచెప్పారు.తొలుత యోగా దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు. అంతర్జాతీయ యోగా డే శుభాకాంక్షలు తెలిపారు. నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒకే సమయంలో దేశమంతా యోగాలో పాల్గొనడం నిజంగా గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు ఇలా మహామహులు సామూహిక యోగాల్లో పాల్గొనడం చూస్తుంటే, యోగాకు వారు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు.యోగా అనేది ఆరోగ్యానికి ఆలంబన అని, ఈ విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని యోగా ఒకే వేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. యోగా కార్యక్రమాలతో దేశమంతా చైతన్యం నిండిపోయిందని వివరించారు.యోగా కేవలం శారీరక శ్రమకే పరిమితం కాదని, జీవనశైలి వ్యాధుల నుంచి నివారణ పొందడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యోగా ఆసనాలు పాటించడమే కాకుండా దృఢంగా ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు.

సమతులిత ఆహారం, సరైన నిద్రతో వ్యాధులు దూరమవుతాయని, ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ ప్రజల ఆరోగ్యం, క్రీడాకారుల ప్రోత్సాహం కోసం ఎన్టీఆర్ స్టేడియం నిరంతరం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు.



# ఘనంగా యోగా దినోత్సవం



## పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, కలెక్టర్ సునీత

మార్కాపురం (చైతన్యరథం): ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ మైదానంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, వేలాది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు యోగ కోసం ఒక గంట కేటాయించాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత, శరీరం కూడా ఫిట్ గా ఉంటుందదన్నారు. యోగా ఒక జీవన విధానం అని అది భారతదేశంలోని పుట్టి ఇప్పుడు విశ్వవ్యాప్తం అయిందని వివరించారు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు యోగ చేస్తే మానసికంగా ఉత్తేజితులై ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు.



# రూ. 850 కోట్లతో అభివృద్ధి పనులు

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని పెనుబర్తి గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను బీజేపీ వీర మహిళలు కరణం సుభాషిని, చిలకల ప్రవీణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పెనుబర్తి గ్రామ అభివృద్ధికి 3కోట్ల 50లక్షల రూపాయలు కేటాయించామన్నారు. ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనుల జరుగుతున్నాయన్నారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్,వైస్ ఎంపీపీ పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టీడీపీ నాయకులు పల్లంరెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, దినేష్ రెడ్డి, పల్లంరెడ్డి జశ్వంత్ రెడ్డి, శివయ్య నాయుడు, తుమ్మతాటి రవి, పల్లంరెడ్డి సుమంత్ రెడ్డి, మనోహర్, తాంద్ర పెంచలయ్య, రవి, రమేష్, వాసు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

## పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగరంలోని నిర్మల్ నగర్ పార్క్ నందు నిర్మల్ నగర్ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు యోగాసనాలు వేసి, పాల్గొన్న వారికి యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యాసానికి కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని జనార్ధన్ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య , నిర్మల్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగాతో వత్తిడి దూరం



పామూరు (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాకరంగా తీసుకొని మన నియోజకవర్గం శాసనసభ్యులు ముక్కు నరసింహ రెడ్డి సూచన మేరకు ఘనంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించారు.

యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని యోగా నిపుణులు సూచించారు యోగాతో ఒత్తిడిని అధిగమించడమే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందదడంతో పాటు అనేక దీర్ఘకాలిక రుగ్మతలను నివారించుకోవచ్చని పేర్కొన్నాను.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమ మార్గమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యోగాతోనే ఆరోగ్యాంధ్ర సాధ్యం

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): స్థానిక ఎన్టీఆర్ పల్లెవనం పార్క్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమంలో దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. వందలాది మంది ప్రజలతో కలిసి యోగా సాధన నిర్వహించారు. యోగాను భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు, శరీరం మన ఆత్మ మధ్య సమతుల్యతను తీసుకువచ్చే జీవన విధానమన్నారు. ఆలోచనకు స్పష్టత, ఆవేశానికి నియంత్రణ, జీవితానికి సమతుల్యతను అందించే మార్గమే యోగా అన్నారు. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన భారతదేశం అందించిన గొప్ప బహుమతి యోగా అన్నారు. పధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించి, అంతర్జాతీయ గుర్తింపు పొందిందన్నారు. ఒత్తిడితో కూడిన ఆధునిక జీవనశైలిలో యోగం ప్రతి ఒక్కరికీ అత్యవసరం. యోగా చేసే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆరోగ్యమైన దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. జూన్ 21 ఒక్క రోజు మాత్రమే కాదు, ప్రతి రోజూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా దర్శిలో ఇటీవల యోగా లో అవార్డులు సాధించిన చిన్నారులకు బహుమతి అందజేసిన అభినందనలు తెలియజేసిన డా. గొట్టిపాటి లక్ష్మీ. యోగాంధ్ర కార్యక్రమానికి ట్రైన్స్ గా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల పి.డి. లు సంబయ్య, నరసింహారావు, బి. దీనమ్మ తదితరులను శాలువాతో సత్కారించి షీల్డ్ అందజేశారు.



దోర్నాల బస్టాండ్ నిర్మాణ పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పరిశీలించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## పాల్గొన్న నందికొట్కూరు శాసనసభ్యుడు గిత్త జయసూర్య



నందికొట్కూరు (చైతన్యరథం): పట్టణంలోని మార్కెట్ యార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నందికొట్కూరు శాసనసభ్యుడు గిత్త జయసూర్య స్వయంగా యోగాసనాలు వేశారు. అనంతరం సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరం ఎంతో దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సూర్య నమస్కారాలు మానవ శరీరానికి ఎంతో ఉత్తమమైనవి అన్నారు. యోగా అనేది వ్యాయామం కాదు, జీవనశైలి. ఒత్తిడిని దూరం చేసి ఆనందాన్ని దగ్గర చేస్తుంది. యోగాను ప్రతి ఒక్కరం ఆచరిద్దాం. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి "ఆరోగ్య నందికొట్కూరు, ఆరోగ్య భారత్" నిర్మాణంలో భాగస్వాములు కావాలని అని పిలుపునివ్వడం జరిగింది. యోగా చేయడానికి వయసుతో ఎలాంటి సంబంధం లేదు, ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలీ అన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదానికి తగ్గట్టుగా నందికొట్కూరు జరిగిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యాన్ని నింపింది అన్నారు. ఈ కార్యక్రమంలో: నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ మరియు సిబ్బంది, నందికొట్కూరు ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసు సిబ్బంది, ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కర్నూలు ఏపీఎస్పీ బెటాలియన్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేశు, ఇతర అధికారులతో కలిసి యోగాంధ్ర వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి

# అభినందనీయుడు వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్

## ఘనంగా సత్కరించిన మైనారిటీ నాయకులు



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని హరనాధపురంలోని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసంలో ఆయనను ముస్లిం మైనారిటీ నాయకులు సమీ హుస్సేనీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక జెండా వీధి నుంచి బైక్ ర్యాలీగా వచ్చి సేరా తొడిగించి అజీజ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం దువా చేసి, కేక్ కటింగ్ నిర్వహించారు. టీడీపీ సీనియర్ లీగల్ సెల్ నాయకులు నన్నే సాహెబ్ 20 వేల రూపాయలు, నెల్లూరు పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు రియాజ్ భాష 20 వేల రూపాయలు చెక్కులను తాలీం ఏ హునర్‌కు విరాళంగా అందించారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో తాలిం ఏ హునర్ కార్యక్రమం నిర్వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా సమీ హుస్సేనీ మాట్లాడుతూ, ధనవంతులు బిడ్డలు ఎక్కడ చదువుతున్నారో పేద విద్యార్థులను కూడా అక్కడే చదివిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా మార్చి వారిని దేశానికి వెన్నెముకలుగా తయారు చేస్తున్న అబ్దుల్ అజీజ్ అభినందనీయుడన్నారు. అన్నారు. సాబీర్ ఖాన్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పోటీ పరీక్షలకు పోటీపడేలా ఈ విద్యార్థులను తయారు చేస్తున్నారని అన్నారు. అబ్దుల్ అజీజ్ ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు సృష్టించారని, ఆ మార్క్ లను మార్చాలంటే మరో అబ్దుల్ అజీజ్ ఏ రావాలని అన్నారు. హయత్ బాబా మాట్లాడుతూ అబ్దుల్ అజీజ్ చేయగలిగిందే చెప్పారని చెప్పింది తూచా తప్పకుండా చేసి చరిత్ర సృష్టించారని అన్నారు. వక్ఫ్ బోర్డు బాధ్యతలు ఇలా కూడా నిర్వర్తించవచ్చని నిరూపించి, దేశవ్యాప్తంగా ఉన్న చైర్మన్ లకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. శంషుద్దీన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించిన సంఘటన తాలీం ఏ హునర్ అని కొనియాడారు. దేశంలో డబ్బు వల్ల గొప్పవారైన వ్యక్తులు అతి తక్కువ మందిని కేవలం విద్య వల్లే అనేకమంది గొప్పవారయ్యారని అన్నారు. ఒక విద్యావంతుడు పదవి అధిరోహిస్తే ఎలా ఉంటుంది అనడానికి అబ్దుల్ అజీజ్ నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో ఖాజావలి, ఇంతియాజ్, అన్వర్, ఇక్బాల్, పాషా మొహిద్దిన్, ఖాదర్ బాషా, జుబేర్, మైజుల్లా హుసేని తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఘనంగా కూటమి విజయోత్సవం

## పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి మీనాక్షినాయుడు, కూటమి పార్టీల శ్రేణులు



ఆదోని (చైతన్యరథం): ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుడు మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జేబీ గార్డెన్‌లో విజయోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ విజయోత్సవ సమావేశంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ సమావేశం ముగిసింది.

# నందిగామలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

## పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "యోగేంద్ర" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజానీకంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా సాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని అన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో ఏర్పడుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించడానికి యోగా అత్యుత్తమ సాధనమని వివరించారు.

ప్రజలందరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని ఆమె పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు యోగాపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా శారీరక, మానసిక వికాసాన్ని సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యోగా శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు సూచించారు.



కనిగిరి అమరావతి గ్రౌండ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యోగా చేస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



# ఏపీ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలి



- డెట్రాయిట్ అభినందన సభలో
ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం

డెట్రాయిట్: ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఉత్తమ అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం పేర్కొన్నారు. ఉత్తర అమెరికాలో ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన జయరాం అభినందన సభ డెట్రాయిట్‌లోని ఫర్మింగ్టన్ హిల్స్ మేనర్‌లో జరిగింది. ఎన్నారై టీడీపీ డెట్రాయిట్, మిచిగన్ తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పెద్దఎత్తున తెలుగువారు, ఎన్నారై టీడీపీ నాయకులు, అభిమానులు, జనసేన, బీజేపీకి చెందిన నాయకులు హాజరయ్యారు. జయరాం మాట్లాడుతూ అటు సంక్షేమంతో పాటు, ఇటు పెట్టుబడుల కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఎన్నారైలు కూడా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఐటీ, టూరిజం, విద్య, వైద్యరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, ఎన్నారైలు తమవంతుగా రాష్ట్ర అభివృద్ధికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యను అందించడానికి ఎన్నారైలు తోడ్పాటును అందించాలని కోరారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ ప్రభుత్వానికి తనవంతుగా సహాయ, సహకారాలు అందించడం వల్ల రాష్ట్రం ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని చెప్పారు. మరోవైపు మంత్రి నారా లోకేష్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని తెలిపారు. తానా మాజీ అధ్యక్షుడు గంగాధర్ నాదెళ్ల మాట్లాడుతూ జయరాం కోమటి ఎల్లప్పుడూ ఎన్నారైలకు ఏ సహాయం కావాల్సి వచ్చినా అందించే వారని, మరోవైపు ఏపీ ప్రగతికి కూడా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆయనకు ఈ పదవి ఇవ్వడంపై ఎన్నారైలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. టీడీపీ నాయకులు సతీష్ వేమన, తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, మాజీ అధ్యక్షుడు బండ్ల హనుమయ్య, జె.తాళ్లూరితో పాటు పలువురు తానా నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు బీజేపీ నాయకులు పాతూరి నాగభూషణం, వాషింగ్టన్ డీసీ నుంచి సాయి బొల్లినేని, అనిల్ ఉప్పలపాటి, కెనడా నుంచి లక్ష్మీనారాయణ సూరపనేని, సెయింట్ లాయిస్ నుంచి రాజా సూరపనేని, బే ఏరియా నుంచి శ్రీకాంత్ దొడ్డపనేని, తదితరులు హాజరయ్యారు.

తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో

## మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం



- ముఖ్యఅతిథిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్



సింగపూర్: తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో సింగపూర్‌లోని సరిగమ గ్రాండ్ వేదికగా నిర్వహించిన "మీట్ ది గ్రీట్ బ్రేక్‌ఫాస్ట్" కార్యక్రమం అత్యంత విజయ వంతంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రవాస తెలుగు సమాజ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహ పూర్వక వాతావరణంలో సాగింది. ప్రవాస భారతీయుల సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, యువత సాధికారత, సమాజ సేవ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సింగపూర్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలతో మంత్రి కొండపల్లి మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సమాజానికి ఉపయోగపడే నిర్మాణాత్మక సంభాషణలు జరగడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి సహకరించిన తెలుగుదేశం ఫోరం సింగపూర్ సభ్యులకు, పాల్గొన్న వారికి, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి తెలుగుదేశం ఫోరం సింగపూర్ కృతజ్ఞతలు తెలిపింది. ఆతిథ్యం అందించిన సరిగమ గ్రాండ్ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల మధ్య బంధాలను మరింత బలోపేతం చేస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.

కువైట్ భారత రాయబారి కార్యాలయం ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ యోగా దినోత్సవం






కువైట్: 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాయబారి వారి కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు సాల్మియాలోని బౌలేవార్డ్ పార్క్ వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించారు. 2200 మందికి పైగా పాల్గొని యోగా చేశారు. ఈ కార్యక్రమంలో దౌత్యవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు, యోగా సాధకులు, భారతీయ సమాజ సభ్యులు పాల్గొన్నారు. కువైట్‌లోని భారత రాయబారి హెచ్.ఈ.పరమిత త్రిపాఠి మాట్లాడుతూ ఈ ఏడాది ఇతివృత్తమైన "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" గురించి వివరించారు. కువైట్‌లో యోగాకు పెరుగుతున్న ఆదరణను రాయబారి అభినందించారు. అలాగే ఆ దేశంలో యోగాను ప్రోత్సహించడంలో షేఖా షేఖా అలీ అల్-జాబర్ అల్-సబా చేసిన కృషిని కొనియాడారు. ఈ వేడుకలకు పలువురు ప్రముఖ అతిథులు హాజరయ్యారు. వీరిలో కువైట్ యోగా కమిటీ అధ్యక్షురాలు పద్మశ్రీ హెచ్.ఈ. షేఖా షేఖా అలీ అల్-జాబర్ అల్-సబా, ఇండోనేషియా రాయబారి, ఆసియా రాయబారుల బృందం డీన్ అయిన లీనా మరియానా, పద్మశ్రీ ఫౌండర్ ఆఫ్ ది అరబ్ యోగా ఫౌండేషన్ ఇన్ సౌది అరేబియా ప్రెసిడెంట్ ఆఫ్ ది ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ మిస్ నౌఫ్ మార్వాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు సంఘాల ఐక్య వేదిక కార్యవర్గం కుదరవల్లి సుధాకరరావు, కంచన శ్రీకాంత్, మద్దిన ఈశ్వర్ నాయుడు, కొల్లి ఆంజనేయులు, కోలా మురళి, పెద్దఎత్తున యోగా సాధకులు పాల్గొన్నారు.



## వర్జీనియాలో యోగా దినోత్సవం

- పెద్దఎత్తున పాల్గొన్న ప్రవాసాంధ్రులు

వర్జీనియా: యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు. మానసిక ప్రశాంతతనిచ్చే గొప్ప ప్రక్రియ అని మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. అమెరికా రాజధాని ప్రాంతంలోని వర్జీనియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పతంజలి మహర్షికి, స్వామి వివేకానంద చిత్రపటాలకు పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భానుప్రకాష్ మాగులూరి సమన్వయం చేశారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయాయమే కాదు శరీరం, మనస్సును సమన్వయం చేసే గొప్ప భారతీయ సంప్రదాయం. యోగా ద్వారా ఆరోగ్యం, ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ప్రస్తుత కాలంలో ఒత్తిడి, ఆందోళన, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో మన జీవితంలో అత్యంత అవసరమైన సాధనంగా మారిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా ప్రక్రియను ప్రజలకందించటానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. గతేడాది నిర్వహించిన యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులకెక్కిందని గుర్తుచేశారు.

### యోగాతో ఆనందకర ఆరోగ్యకర జీవితం

భాను మాగులూరి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చు. మన పెద్దలు మనకు అందించిన అమూల్యమైన కార్యక్రమం యోగా. 175 దేశాల్లో మన సాంప్రదాయ యోగని ఆచరిస్తున్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని అగ్రరాజ్యమైన అమెరికాలో జరుపుకోవ టం ఆనందంగా ఉందన్నారు. మాతృబాష తెలుగును ఈ తరానికి అందించటం మన భాధ్యత అని పేర్కొన్నారు. ప్రవాసాంధ్రుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు మైనేని రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ యోగా ప్రకృతి ప్రసాదించిన వరమని, దానిని నిలబెట్టు కోవటం, అభ్యాసం చేయటం మన బాధ్యత పేర్కొన్నారు. సుదర్శన్ అమరవాది పలు యోగాసనాలలో మెళకువలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతారామారావు ఎండూరు, రమేష్ అవిర్నేని, మురళి కట్ల, హనుమంతురావు వెంపరాల, చంద్రనాథ్ నంబూరు, శంకర్రావు పొన్నం, పూర్ణచంద్రరావు అన్నం, వెంకటేశ్వర్రావు సామినేని, ఈశ్వర్ కక్కెర, వెంకటరెడ్డి గోలి, సుబ్బారెడ్డి జొన్నల, కృష్ణయ్య, రమణ, సురేష్ లగిశెట్టి, యోగానంద్ వంకిన, గంగారావు పొనగోటి, భాస్కరరావు చీటి, సత్తయ్య మారిశెట్టి, ప్రభులింగం బచ్చు తదితరులు పాల్గొన్నారు.







# ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది

### 12వ యోగా దినోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ

కోల్‌కతా: ప్రపంచవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైంది. ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే థీమ్‌తో అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ప్రసిద్ధ రెడ్ రోడ్‌లో నిర్వహిస్తున్న కార్యక్ర మంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశం, ప్రపంచం మట్నుత్తాన్ని యోగా అనుసంధానించినట్లు కనిపిస్తోంది. యోగా ప్రతి ఒక్కరినీ కలుపుతుంది, ఏకం చేస్తుంది. ఈ రోజు నేను బెంగాల్‌లో ఉండటం చాలా ప్రత్యేకమైనది. రామకృష్ణ పరమ హంస వంటి సాధువులు అవతరించిన ఈ పవిత్ర బెంగాల్ భూమి నుంచే స్వామి వివేకానంద యోగాను యావత్ ప్రపంచానికి పరిచ యం చేశారు. లహరి మహాశయుల వంటి యోగులు ఈ సంప్రదాయాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. అలాంటి ఈ గడ్డపై సామూహికంగా యోగా చేయడం ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని ఇస్తోంది. వయస్సు, మానవ సామర్థ్యాన్ని తగ్గించకుండా ఉండేలా మనం కృషి చేయగలం. అందుకు యోగా తోడ్పడుతుంది. మానవ జీవితం నిరంతర అభివృద్ధి కోసం ఇది సహాయపడుతుంది. 20 ఏళ్ల వయస్సులో ఉన్న దాని కంటే 40 ఏళ్ల వయస్సులో మరింత ఆరోగ్యంగా ఉండటమే మన లక్ష్యం కావాలి. 30 ఏళ్ల వయస్సులో ఉన్న దాని కంటే 50 ఏళ్ల వయస్సులో మరింత శక్తివంతంగా ఉండటమే మన లక్ష్యం కావాలి. మన శరీరాలను దృఢంగా తీర్చిదిద్దడంలో యోగా సహాయపడుతుంది. ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితాన్ని గడపడానికీ సహకరిస్తుంది. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలి. మన గురించి మనకు ఎంత ఎక్కువగా తెలిస్తే, మనల్ని మనం అంత బాగా నిర్వహించు కోగలం' అని చెప్పుకొచ్చారు.

## తమిళనాడులో గ్యాస్ లీకై ఏడుగురి మృతి - 60 మందికి అస్వస్థత



చెన్నై: తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో గ్యాస్ లీక్ అవ్వటంతో ఏడుగురు ప్రాణా లు కోల్పోయారు. 60 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆది వారం ఈ సంఘటన చోటుచేసుకుంది. తిరువల్లూరు జిల్లా పెరియపాలెం సమీపంలోని కన్నిగైపైర్‌లో 'సెయింట్ పీటర్స్ అండ్ పాల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్' ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఉంది. ఆదివారం యూనిట్‌లో గ్యాస్ లీక్ అవ్వటంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 46 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బం ది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. అస్వస్థతకు గురైన వారిని ఆస్పత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిలో ఏడుగురు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. బాధితులలో ఎక్కువ మంది ఉత్తర భారతదేశా నికి చెందిన వారని తెలుస్తోంది. వాంతులు, ఊపిరి తీసుకోవ టంలో ఇబ్బంది, అలసట సమస్యలు ఉన్న వారిని కూడా పోలీసు లు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఇక ఈ సంఘటనపై తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ విచారం వ్యక్తం చేశారు.

### గ్యాస్ లీక్ ఘటనపై సీఎం విజయ్ దిగ్భ్రాంతి

గ్యాస్ లీక్ ఘటనపై సీఎం విజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రమాదంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఘటనపై మూడురోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### రీ-నీట్ ఎఫెక్ట్..ప్రధాని మోదీ..

# 45 నిమిషాలు ప్రయాణం వాయిదా

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నేడు ప్రతిష్ఠాత్మకంగా రీ-నీట్ ఎగ్జామ్ జరిగింది. దీని ప్రభావం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాణంపై పడింది. మోదీ ఢిల్లీ విమానాశ్రయం నుంచి తన నివాసానికి బయలుదేరాల్సి ఉండగా ఆ ప్రయాణాన్ని 45 నిమిషాల పాటు వాయిదా వేసుకున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రారంభమైన నీట్ యూజీ రీ-ఎగ్జామ్‌కు హాజరుకానున్న విద్యార్థు లకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు మోదీ. అంతకుముందు మధ్యాహ్నం 1:15 గంటల ప్రాంతంలో ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు మోదీ. ప్రణాళిక ప్రకారం అటు నుంచి వెంటనే తన నివాసానికి బయల్దేరాల్సి ఉంది. కానీ నీట్ పరీక్ష మొదలయ్యే వరకు అక్కడే ఉండి, పరీక్ష ప్రారంభమైన తర్వాతే పయనమయ్యారు. కాగా.. రీ-నీట్‌ను దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది అభ్యర్థులు రాస్తున్నారు. ఈ పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు దాదాపు 2 లక్షలకు పైగా సిబ్బందిని మోహ రించారు అధికారులు. ఆఫ్‌లైన్ మోడ్‌లో జరుగుతున్న రీ-నీట్ సాయంత్రం 5:15 గంటలకు ముగుస్తుంది. పలువురు అర్హులైన దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతిస్తారు. పేపర్ లీక్ ఆరోపణల కారణంగా ఇదివరకే



నిర్వహించిన నీట్ రద్దయిన నేపథ్యంలో ఈసారి సరైన సమగ్రత, పారదర్శకత, కార్యాచరణ సామర్థ్యంతో నిర్వహిస్తున్న ట్టు ఎన్‌టీఏ పేర్కొంది.

# యుద్ధ నౌకలు జాతికి అంకితం




కోల్‌కతా: ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు యుద్ధ నౌకలను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ యుద్ధ నౌకలు.. ఐఎన్‌ఎస్ దూనగిరి, ఐఎన్‌ఎస్ సంశోధక్, ఐఎన్‌ఎస్ అగ్రయ్‌లను నౌకదళానికి ఆయన అప్పగించారు. ఈ నౌకల ప్రవేశాన్ని వీక్షించే అవకాశం లభించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. భారత నౌకదళంతో పాటు వాటి అభివృద్ధిలో పాలుపంచుకున్న ప్రతిఒక్కరిని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ నౌకల నిర్మాణంలో దాదాపు 200 ఎంఎస్ఎంఈ తోడ్పాటును అందించా యని ప్రధాని మోదీ వివరించారు. ఈ ప్రక్రియలో చాలామందికి ఉద్యోగ కల్పన జరిగిందని అన్నారు. ఈ నౌకల నిర్మాణం కోసం రూ. 70,000 కోట్ల వ్యయం అయిందని తెలిపారు. భారత్ ఓడరేవులను ఆధునికీకరిస్తూనే సముద్ర పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు సాగరమాల కార్య క్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని చెప్పారు.

### అతి పెద్ద ఎగుమతిదారుగా భారత్

రక్షణ రంగంలో భారత్ అతిపెద్ద ఎగుమతిదారుగా కొనసాగు తోందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 తర్వాత ఈ రంగంలో ఎగుమతులు రూ. 40 వేల కోట్ల నుంచి రూ. 1.80 లక్షల కోట్లకు పెరిగిందని గణాంకాలతో సహా వివరించారు. ఈ మూడు యుద్ధ నౌకలను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ నిర్మించిందని చెప్పారు. ఆత్మ నిర్భర భారత్ కింద రక్షణ తయారీ రంగంలో భారత్ సాధిస్తున్న స్వావలం భనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. సముద్ర రంగాల్లో దాని వ్యూహాత్మక పరిధిని విస్తరించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ప్రధాని మోదీ తెలిపారు.

### ఐఎన్‌ఎస్ సంశోధక్

ఇది అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. సముద్ర శాస్త్ర సమాచారానికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని ఈ నౌక అందిస్తుంది. ఇది సముద్రం అడుగు భాగాన్ని మ్య?ప్ చేస్తుంది. హైడ్రోగ్రాఫిక్ అంచనాలను నిర్వహిస్తుంది. సురక్షితమైన నావిగేష న్ మార్గాలను ఈ నౌక గుర్తిస్తుంది.

### ఐఎన్‌ఎస్ అగ్రయ్

ఇది తీర ప్రాంతంతోపాటు సముద్ర జలాల్లో సంచరించే శత్రు జలాంతర్గాములను గుర్తిస్తుంది. అలాగే వాటిని నిర్వీర్యం చేయడా నికి రూపొందించిన యుద్ధ నౌక. ఇందులో అధునాతన సోనార్ వ్యవస్థ, జలాంతర్గామి వ్యతిరేక రాకెట్లు, టార్పెడోలతో పాటు 30 ఎంఎం నావికా ఫిరంగిలు ఉన్నాయి. ఈ నౌకకు మందుపాతరలు అమర్చే సామర్థ్యం కూడా ఉంది. ఈ నౌక ద్వారా భారత తీర ప్రాంత భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

### ఐఎన్‌ఎస్ దునగిరి

ఇది ప్రాజెక్ట్ 17ఎ కింద ప్రధాన యుద్ధ నౌక. అధునాతన నీలగిరి తరగతి స్టెల్త్ గైడెడ్ క్షిపణి ఫ్రిగేట్‌లలో ఒకటి. బహుళ ప్రయోజన కార్యకలాపాల కోసం దీనిని రూపొందించారు. దీనిలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థ, బరాక్ 8 మధ్య శ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ, టార్పెడోలు, ఇతర అధునాతన యుద్ధ సాంకేతికలు అమర్చారు. ఈ నౌక.. వాయు రక్షణ, ఉపరితల యుద్ధం, జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించి గల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

# మళ్లీ హర్మూజ్ మూసివేత



వాషింగ్టన్/ టెహ్రాన్: అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఈ ఒప్పందాన్ని ప్రమాదంలో పడేశాయి. ఇజ్రాయెల్ దాడులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇరాన్.. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసేసినట్లు శనివారం ప్రక టిం చింది. ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ మేరకు ఇరాన్ అత్యున్నత స్థాయి జాయింట్ మిలిటరీ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటన విడుదల చేసింది. దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా మొదటి చర్యగా హోర్ముజ్ జలసంధిని మూసేశామని, దాడులు అలాగే కొనసాగితే మరిన్ని ప్రతీకార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అయితే, జలసంధి తెరిచే ఉందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. హోర్ముజ్‌లో నౌకలు వెళ్తున్నాయని, దానిని మూసివేసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని శనివారం ఫాక్స్ నర్యీసకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

### ఒప్పందాన్ని బలహీనపర్చేందుకు ఇజ్రాయెల్ యత్నం

సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) బలహీనపర్చేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని అమెరికా నిఘా వర్గాలు ఆ దేశాధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హెచ్చరించాయి. ఇరాన్‌కు కోపం తెప్పించి డీల్ నుంచి తప్పుకొనేలా చేసేందుకే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతోందని పేర్కొన్నాయి. ఈ ఏడాది చివరలో జరగబోయే ఇజ్రాయెల్ పార్లమెంటు ఎన్నికల్లో తన ప్రాబల్యాన్ని నిలబెట్టుకొనేందుకే ప్రధాని నెతన్యాహు ఈ దాడులు కొనసాగిస్తున్నారని నిఘా వర్గాలు ట్రంప్ ప్రభుత్వానికి నివేదించినట్లు వాషింగ్టన్ పోస్ట్ వార్తా సంస్థ పేర్కొంది. అయినా నెతన్యాహును ట్రంప్ ఆకాశానికి ఎత్తేశారు. శనివారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహు తనకు మంచి మిత్రు డని, ఆయన పోరాటయోధుడైన ప్రధాని అని కొనియాడారు. కాగా పరిస్థితిని మళ్లీ గాడిలో పెట్టేందుకు మధ్యవర్తి పాకిస్థాన్ రంగంలోకి దిగింది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహిసిన్ నఖ్వీ శనివారం ఇరాన్ వెళ్లారు. అక్కడ ఆయన తమ దేశ సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నట్లు ఇరాన్ మీడియా సంస్థ ఇర్నా తెలిపింది. కాగా, శాంతి చర్చలకు మధ్య వర్తిత్వం వహించిన పాకిస్థాన్‌పై ట్రంప్ ప్రశంసల జల్లు కురిపి స్తుండగా, ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాత్రం విమర్శలు గుప్పించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌లో మీడియా స్వేచ్ఛ శూన్యమని అన్నారు. అందుకే శాంతి ఒప్పంద పత్రం విడుదల ఆలస్యమైందని పేర్కొన్నారు.

(ఇరాన్ సైనిక కమాండ్ ప్రకటన)

## ఒప్పందం కుదరకపోతే.. హర్మూజ్‌లో టోల్ వసూలు చేస్తాం: ట్రంప్



అమెరికా: హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ఇరాన్ ఎలాంటి సుంకాలూ వసూలు చేయదని అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్‌తో చర్చలు విఫలమైతే మాత్రం అమెరికానే టోల్ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. కాల్పుల విరమణ అమల్లో ఉన్న ప్రస్తుత 60 రోజుల కాలంలో హర్మూజ్ జలసంధిలో ఎలాంటి టోల్ వసూలూ ఉండదని ట్రంప్ తెలిపారు. 60 రోజుల్లో ఇరాన్‌తో తుది ఒప్పం దం కుదరకపోతే మాత్రం హర్మూజ్ జలసంధి మార్గంలో టోల్ విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. పశ్చిమాసియా దేశాలకు అమె రికా అందించిన రక్షణ సేవలకుగానూ ఆ డబ్బును తీసుకుంటా మని వెల్లడించారు. ఇటీవల కుదిరిన ఒప్పందం ప్రకారం హర్మూజ్‌లో 60 రోజుల పాటు స్వేచ్ఛా నౌకాయానం అమల్లో ఉంటుందని తెలిపారు. కాగా, ఇరాన్‌తో అణుచర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం స్విట్జర్లాండ్‌కు పయనమైంది. కాగా, ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో లేదని, రవాణా నిరంతరాయంగా కొనసాగు తోందని యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ వెల్లడించారు. పరిస్థితి ఇలాగే ఉండేలా అమెరికా దళాలు చర్యలు తీసుకుంటున్నాయన్నా రు. శనివారం 17 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురుతో 55 వాణిజ్య నౌకలు హర్మూజ్‌ను దాటాయని తెలిపారు.

## 2,000 కిలోమీటర్లు... రష్యాలోకి చొచ్చుకెళ్లిన ఉక్రెయిన్ డ్రోన్లు

ఉక్రెయిన్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మరో కీలక పరిణా మం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ తన దీర్ఘశ్రేణి డ్రోన్లతో రష్యా భూభాగంలో విధ్వంసానికి దిగింది. సరిహద్దు నుంచి సుమారు 2,000 కిలోమీటర్ల లోపల ఉన్న ట్యూమెన్ ప్రాంతంలోని కీలక చమురు శుద్ధి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ స్వయంగా వెల్లడించారు. ఉక్రెయిన్ అభివృద్ధి చేసిన నూతన డ్రోన్లు 3,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉన్నాయని జెలెన్స్కీ తెలిపారు. ఈ డ్రోన్ల ద్వారానే ట్యూమెన్ చమురు శుద్ధి కేంద్రంపై విజయవంతమైన దాడి నిర్వహించినట్లు చెప్పారు. అయితే ఈ దాడి వల్ల చమురు శుద్ధి కేంద్రానికి పెద్దగా నష్టం జరగలేదని రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు పడటంతో అత్యవసర సిబ్బంది రంగంలోకి దిగారని, భద్రతా చర్యల్లో భాగంగా ఉద్యోగులను అక్కడి నుంచి తరలించినట్లు ట్యూమెన్ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. రష్యాలోని అతిపెద్ద ప్రైవేట్ రిఫైనరీల్లో ట్యూమెన్ కూడా ఒకటి. ఇక్కడ రోజుకు దాదా పు 1.5 లక్షల బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తారు. ఈ కేంద్రం నుంచి దేశీయంగా చమురు సరఫరా జరుగుతుంది. ఇటీవలి కాలంలో రష్యాలోని కీలక చమురు శుద్ధి క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ దాడి చేస్తోంది. గతవారం మాస్కోలోని కీలక రిఫైనరీపై రెండుసార్లు దాడులు చేసింది. ఈ వరుస దాడులతో రష్యాలోని పలు ప్రాంతాల్లో చమురు కొరత ఏర్పడినట్టు వార్తలు వస్తున్నాయి.

## ఎగిరే వైట్‌హౌస్..



వాషింగ్టన్: ఈ ఫొటోలోని విమానాన్ని చూశారు.. అమెరికా అధ్యక్షుడి అధికారిక విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్' ఇది. ఇన్నాళ్లూ ఎయిర్‌ఫోర్స్ వన్ అనగానే తెలుపు, నీలం రంగులో ఉన్న భారీ విమానం గుర్తొచ్చేది. అయితే, ఖతార్ పాలకులు అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్‌కు గతేడాది ఓ బోయింగ్ 747 విమానాన్ని కానుకగా ఇచ్చిన సంగతి గుర్తుందా.. ఆ విమానమే ఇది. ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించేందుకు వీలుగా ఆ విమానానికి అవసరమైన మార్పులు చేర్పులు చేసిన అమెరికా వాయుసేన.. తమ జాతీయ పతాకంలోని ముదురు నీలం, ఎరుపు, తెలుపు రంగులతో అధ్యక్షుడి విమానానికి కొత్త లుక్ ఇచ్చింది. ఈ రంగులను అధ్యక్షుడు ట్రంప్ ఎంపిక చేశారట..! ఈ కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్‌ను జాయింట్ బేస్ ఆండరీ?స్రలో అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ఆవిష్కరించారు. బోయింగ్‌కు ఇప్పటికే ఆర్డర్ ఇచ్చిన కొత్త విమానాలు వచ్చే వరకు.. అమెరికా అధ్యక్షుడి ప్రయాణాలకు ఇప్పటికే ఉన్న ఎయిర్‌ఫోర్స్ వన్ విమానాలతో పాటు ఈ కొత్త విమానాన్ని కూడా వినియోగించనున్నారు. అధ్యక్షుడు ఏ విమానంలో ప్రయాణించాలనేది భద్రతా విభాగం నిర్ణయిస్తుంది. కాగా, ఈ విమానాన్ని ఎగిరే వైట్ హౌస్ అని అభివర్ణించిన అధ్యక్షుడు ట్రంప్.. ప్రపంచంలోనే అత్యంత విలాస వంతమైన విమానం ఇదేనని పేర్కొన్నారు. జూలై 4న అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ విమానాన్ని ప్రదర్శించే అవకా శముంది. ఇక, టర్కీ వేదికగా వచ్చే నెలలో జరగనున్న నాటో సదస్సుకు తాను ఈ కొత్త విమానంలోనే వెళ్లి వస్తానని ట్రంప్ కూడా ప్రకటించారు

# స్విట్జర్లాండ్‌లో అమెరికా-ఇరాన్ కీలక చర్చలు




జ్యూరిచ్ (స్విట్జర్లాండ్): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించి శాంతిని నెలకొల్పేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు ఊపందుకున్నాయి. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరి త్రాత్మక 14 అంశాల అవగా హనా ఒప్పందం తదుపరి చర్యల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని లూసర్న్ నగర సమీపంలో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్.. ఇరాన్ ప్రతినిధి బృందంతో సాంకేతిక స్థాయి చర్చలు జరుపుతున్నారు. శనివారం రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌తో పాటు ఆయన సతీమణి, అమెరికా సెకండ్ లేడీ ఉషా వాన్స్ అమెరికా నుంచి స్విట్జర్లాండ్‌కు పయనమై ఈ ఉదయం చేరుకున్నారు.స్విట్జర్లాండ్‌కు బయలుదేరే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ ఈ చర్చలు రెండు ముఖ్యమైన అంశాలపై కేంద్రీకృతమై ఉంటాయని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంపై సందిగ్ధతను తొలగించి ఒక నిశ్చయమైన ఒప్పందానికి రావడం ఒకటి కాగా.. లెబ నాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో అక్కడ కాల్పుల విరమణను అమలు చేయ డం మరొకటని ఆయన స్పష్టం చేశారు. 'అక్కడ (లెబనాన్) పరి స్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలూ సురక్షితంగా ఉండాలనేదే మా ప్రాథమిక లక్ష్యం. పరస్ప ర దాడుల్లో 'కోడి ముందా-గుడ్డు ముందా' అనే సమస్యను వీడి, కాల్పుల విరమణ నిలకడగా ఉండేలా చేయడమే మా ప్రయత్నం' అని వాన్స్ పేర్కొన్నారు.

### ఇరాన్ బృందం 'మినాబ్ 168' రాక

మరోవైపు, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, ఆ దేశ ప్రధాన చర్చల ప్రతినిధి ఎమ్.బి.గాలిబాఫ్ నేతృత్వంలోని బృందం ఇప్పటికే జ్యూరిచ్ చేరుకుంది. ఇరాన్‌లో జరిగిన 'మినాబ్ పాఠశాల ఘట న' బాధితుల జ్ఞాపకార్థం ఈ బృందానికి 'మినాబ్ 168' అని ఇరాన్ పేరు పెట్టింది. ఇటీవల లెబనాన్‌లో ఇజ్రాయెల్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందనే కారణంతో ఇరాన్ సాయుధ దళాలు హర్మూజ్ జలసంధిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ ఉద్రిక్తతల నడుమే ఇరాన్ ప్రతినిధులు చర్చల కోసం స్విట్జర్లాండ్ రావడం గమనార్హం. మధ్యలో కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ తాజా సమాచారం ప్రకారం ఆదివారం స్విట్జ ర్లాండ్‌లోని లూసర్న్ సమీపంలోని ప్రసిద్ధ బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ఈ చరిత్రాత్మక చర్చలు అధికారికంగా మొదలయ్యాయి.

### తెరవెనుక ముమ్మర దౌత్యం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ బుధవారం వర్చువల్ విధానంలో 14 అంశాల ఒప్పందంపై సంతకాలు చేశారు. ఉద్రిక్తతలకు ముగింపు పలక డం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, అణు ఒప్పం దంపై చర్చలు ప్రారంభించడం ఈ ఎంవోయూ ప్రధాన లక్ష్యాలు. ఈ ఒప్పందాన్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు అమెరికా రాయబా రులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విట్జర్లాండ్‌లో ఉండి చర్చల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఇరు దేశాలకు ప్రధాన మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని, విదేశాంగ మంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్ థానీ కూడా శు క్రవారమే స్విట్జర్లాండ్ చేరుకున్నారు. అమెరికా ఉపాధ్య క్షుడు జె.డి.వాన్స్ ఈ ఉదయమే స్విట్జర్లాండ్ చేరుకుని చర్చల్లో జాయిన్ అయ్యారు. ఆయన కంటే ముందే అమెరికా ప్రతినిధులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్‌కాఫ్ అక్కడకు చేరుకున్నారు. ఇరాన్ తరఫున పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వంలోని బృందం చర్చల్లో పాల్గొంటోంది.

## వైభవ్ సూర్యవంశీ బాదుడు..

# ముక్కోణపు సిరీస్ విజేత భారత్-ఎ




శ్రీలంక వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్ టైటిల్‌ను భారత్- ఎ గెలిచింది. ఆదివారం శ్రీలంక- ఎతో జరిగిన ఫైనల్‌లో భారత్-ఎ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 377 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన లంక జట్టు 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. వనుజ సహన్ (62), సదీర సమరవిక్రమ (52) అర్ధ శతకాలతో లంక విజయం కోసం పోరాడారు. విజయకాంత్ వియాస్కాంత్ 39, సహన్ అరచ్చిగే 38, నిరోషన్ డిక్వెల్లా 25 పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు భారత బౌలర్ల దెబ్బకు పెవిలియన్ కు క్యూ కట్టారు. భారత బౌలర్లలో యశ్ ఠాకూర్, విప్రాజ్ నిగమ్ చెరో మూడు వికెట్లు సాధించారు. అలానే అనుకు ల్ రాయ్ 2, అశోక్ శర్మ, తిలక్ వర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడిన బౌలింగ్‌ఎంచుకోవడమే శ్రీలంక చేసిన తప్పులా అనిపిస్తుంది. తొలుత భారత బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ (29 బంతులు, 94 పరుగులు) క్రీజులో ఉన్నంతసేపు లంక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చివర్లో అనుకుల్ రాయ్(15 బంతులు, 39 పరుగులు) కూడా లంక బౌలర్లపై దాడి చేయడంతో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. మిగిలిన బ్యాటర్లలో తిలక్ వర్మ 67, రుతురాజ్ గైక్వాడ్ 40, ప్రియాంశ్ ఆర్య 39, కుమార్ కుశాగ్ర (36), విప్రాజ్ నిగమ్ 27 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో మధు లన్, ఫెర్నాండో, వనుజ సహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఇక షిరాజ్, సహన్ అరాచ్చిగే, సముదాయ ఒక్కో వికెట్ చొప్పున సాధించారు. వైభవ్ సూర్యవంశీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

## ఇంగ్లండ్ పర్యటనకు భారత వన్డే జట్టు




జూలై 1 నుంచి భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ 5 టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. అయితే ఇప్పటికే టీ20 జట్టును ప్రకటించిన బీసీసీఐ.. తాజాగా భారత వన్డే జట్టును ప్రకటించింది. వన్డే ప్రపంచ కప్ 2027 సమీపిస్తోన్న నేపథ్యంలో ఈ సిరీస్ సన్నాహకంగా నిర్వహించనున్నారు. కాగా గుర్నూర్ బ్రార్, ప్రసిద్ధ్ కృష్ణ జట్టులోకి వచ్చారు. కాగా వెటరన్ ప్లేయర్ విరాట్ కోహ్లిని జట్టులోకి ఎంపిక చేసినప్పటికీ.. ఫిట్‌నెస్ ఆధా రంగా తుది జట్టులో చోటు కల్పించనున్నట్లు బీసీసీఐ వెల్లడిం చింది.

**ఇంగ్లండ్ పర్యటనకు భారత వన్డే జట్టు ఇదే:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలి, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీశ్‌కుమార్ రెడ్డి, కుల్‌దీప్ యాదవ్, బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, బ్రార్.

**మహిళల టీ20 ప్రపంచకప్..**

## టోర్నీ నుంచి పాకిస్థాన్ ఔట్

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్ వరుసగా మూడో ఓటమి చవిచూసింది. తొలుత భారత్, సౌతాఫ్రికా చేతిలో ఓడిన పాక్‌కు బంగ్లాదేశ్ షాక్ ఇచ్చింది. దీంతో ఈ టోర్నీ నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా పాకిస్థాన్ నిలిచింది. మరోవైపు ఆస్ట్రేలి యా చేతిలో ఘోర పరాభవాన్ని చవి చూసిన నెదర్లాండ్స్ జట్టు కూడా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో అటు పురుషులు, ఇటు మహిళలు నాకౌట్‌కు చేరడంలో విఫలమయ్యారు. ఫిబ్రవరిలో జరిగిన పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ సూపర్-8 దశలోనే ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే. తాజాగా మహిళల టీమ్ కూడా నాకౌట్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ టోర్నీలో భారత్, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్ చేతుల్లో పాకిస్థాన్ మహిళలు హ్యాట్రిక్ ఓటములు చవి చూశారు. 2009 ఆరంభ పోటీ ప్రపంచ కప్ నుంచి బరిలోకి దిగుతున్న పాక్ మహిళల జట్టు.. ఏనాడూ లీగ్ దశ దాటింది లేదు. ఈ సారి కూడా ఆ చెత్త రికార్డును బద్దలు కొట్టడంలో విఫలమైంది. గ్రూప్-ఎలో ఇప్పటికే పాక్, నెదర్లాండ్స్ ఎలిమినేట్ అయ్యాయి. కాగా ఆస్ట్రేలియా 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. కాగా సౌతాఫ్రికాతో నేడు భారత్ కీలక పోరులో తలపడనుంది.



# 33 మ్యాచుల్లో 100 గోల్స్..



ప్రస్తుతం జరుగుతున్న ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ 2026 టోర్నమెంట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత 68 ఏళ్ల ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వేగంగా 100 గోల్స్ మైలురాయిని ఈ ఎడిషన్ దాటేసింది. కేవలం 33 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. ఆదివారం స్వీడన్, నెదర్లాండ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు నమోదైంది. ఈ మ్యాచ్‌లో డచ్ ఆటగాడు కోడి గ్యాక్‌పో జట్టు తరపున మూడో గోల్ సాధించడంతో ప్రస్తుత టోర్నీలో 33 మ్యాచుల్లోనే గోల్స్ సంఖ్య 100కు చేరింది. జూన్ 12న జరిగిన టోర్నీ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై మెక్సికోకు చెందిన జూలియన్ క్వినోనెస్ ఈ ప్రప చకప్‌లో మొట్టమొదటి గోల్ నమోదు చేయగా కేవలం 10 రోజుల్లోనే 33వ మ్యాచ్ నాటికి 100వ గోల్ రావడం గమనార్హం. ఇదివరకు 1982, 2014 టోర్నీలలో 100 గోల్స్ మార్కును చేరుకోవడానికి 36 మ్యాచ్‌లు పట్టింది. అలానే 1978, 1994లలో 38 మ్యాచ్‌ల్లో 100 గోల్స్ మైలురాయి చేరింది. కాగా, ఈ ఆల్‌టైమ్ రికార్డు 1954లో స్విట్జర్లాండ్‌లో జరిగిన ప్రపంచకప్ పేరిట ఉంది. అప్పట్లో కేవలం 20 మ్యాచ్‌ల్లోనే 100 గోల్స్ నమోదయ్యాయి. మరోవైపు ఈ మ్యాచ్ ద్వారా నెదర్లాండ్స్ జట్టు సరికొత్త మైలురాయిని అందుకుంది. ప్రపంచకప్ చరిత్రలో 100 గోల్స్ పూర్తి చేసుకున్న ఎనిమిదో దేశంగా డచ్ జట్టు సరికొత్త రికార్డు సృష్టించింది. స్వీడన్‌తో జరిగిన మ్యాచ్ ప్రారంభమైన ఐదో నిమిషంలోనే గ్యాక్‌పో ఇచ్చిన అద్భుత పాస్‌ను బ్రాబీ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత 17వ నిమిషంలో బ్రాబీ కొట్టిన రెండో గోల్.. ప్రపంచకప్‌ల చరిత్రలో నెదర్లాండ్స్ జట్టుకు వందో గోల్ కావడం విశేషం. మొత్తానికి లీగ్ దశలోనే ఫార్వర్డ్ ఆటగాళ్లు చెలరేగిపోతుండటంతో ఈసారి మెగా టోర్నీ గోల్స్ వర్షంతో అభిమానులను అలరిస్తోంది.

# ట్యూనీషియాపై జపాన్ చారిత్రక విజయం



ఫిఫా ప్రపంచ కప్‌లో జపాన్ మరోసారి తన దూకుడును కొనసాగించింది. గ్రూప్-ఎఫ్‌లో భాగంగా ట్యూనీషియాతో జరిగిన కీలక పోరులో జపాన్ 4-0 తేడాతో ఘన విజయం సాధించి నాకౌట్‌కు మరింత చేరువైంది. ఈ మ్యాచ్ జపాన్‌కు చారిత్రాత్మకం గా నిలిచింది. ఎందుకంటే ప్రపంచ కప్‌లో ఇప్పటివరకు వారు సాధించిన అత్యధిక గోల్స్ ఇవే. నెదర్లాండ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌ను డ్రా చేసుకున్న జపాన్.. ట్యూనీషియాతో మ్యాచ్‌లో మాత్రం చెలరేగింది. అయితే ఈ మ్యాచ్ ఫిఫాలో 1000వ కావడం విశేషం. జపాన్ విజయంలో అయాసే ఉడా రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడితో పాటు దయిచీ కమాడా, జున్యా ఇతో చెరొక గోల్ చేశారు. మరోవైపు ఆఫ్రికా జట్టు ట్యునీషియా మాత్రం మ్యాచ్ మొత్తం జపాన్ ధాటికి కుదేలైంది. ఈ పరాజయంతో ట్యునీషియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ ఆరంభంలోనే జపాన్ ఆధిక్యం సాధం చింది. 4వ నిమిషంలో కమాడా గోల్ చేసి ప్రపంచకప్ చరిత్రలో జపాన్‌కు అత్యంత వేగవంతమైన గోల్ నమోదు చేశాడు. కియోటో నకమురా ఇచ్చిన అద్భుత క్రాస్‌ను అతను సులభంగా గోల్‌గా మలిచాడు. 31వ నిమిషంలో అయాసే ఉడా అద్భుత వ్యక్తిగత నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. బంతి అందుకున్న అతడు నేరుగా ట్యునీషియా బాక్స్ వైపు దూసుకెళ్లి, ఎడమ మూలలోకి వంకర షాట్‌తో బంతిని నెట్టాడు. 69వ నిమిషంలో జున్యా ఇతో గోల్ చేసి జపాన్‌కు ఆధిక్యాన్ని ఇచ్చాడు. ఉడా చేసిన ఫ్లిక్ పాస్‌ను అందుకున్న ఇతో గోల్‌కీపర్‌తో ఒంటరిగా ఎదుర్కొని సులభంగా గోల్ చేశాడు. 83వ నిమిషంలో ఉడా తన రెండో గోల్‌తో మ్యాచ్‌కు ముగింపు పలికాడు. ఈ విజయంతో జపాన్ నాలుగు పాయింట్లతో నెదర్లాండ్స్‌తో సమంగా నిలిచింది. అయితే గోల్స్ తేడా కారణంగా నెదర్లాండ్స్ టాప్‌లో ఉంది. తన తదుపరి మ్యాచ్ లో జపాన్ స్వీడన్‌తో తలపడనుంది. మరోవైపు ట్యునీషియా నెదర్లాండ్స్‌ను ఎదుర్కోనుంది.

# ఫిఫా ప్రపంచకప్ నాకౌట్‌కు జర్మనీ



ఫిఫా ప్రపంచకప్‌లో 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జర్మనీ జట్టు నాకౌట్ దశలో అడుగుపెట్టింది. ఐవరీ కోస్ట్‌పై జరిగిన ఉత్కంఠ పోరులో 2-1 తేడాతో జర్మనీ ఘన విజయం సాధించింది. దీంతో జర్మనీ సూపర్-32కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ తొలి అర్ధభాగంలో కాస్త తడబడిన జర్మనీ.. సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ డెనిజ్ ఉండవ్ రెండు గోల్స్ సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. 2014లో ప్రపంచ కప్ గెలిచిన తర్వాత జర్మనీ వరుసగా గ్రూప్ దశలోనే నిష్క్రమిస్తూ వచ్చింది. 12 ఏళ్ల తర్వాత.. జట్టు కీలక సమయంలో పోరాట స్ఫూర్తిని చాటి నాకౌట్‌కు చేరుకుంది. మ్యాచ్ 30వ నిమిషంలో ఫ్రాంక్ కెస్సీ గోల్‌తో ఐవరీ కోస్ట్ ఆధిక్యంలోకి వెళ్లింది. యువ సంచలనం యాన్ డియోమాండే సృష్టించిన అవకాశాన్ని కెస్సీ గోల్‌గా మలిచాడు. తొలి అర్ధభాగంలో జర్మనీ రెండుసార్లు బంతిని నెట్‌లోకి పంపినా.. ఫౌల్ కారణంగా రిఫరీ ఆ గోల్స్‌ను రద్దు చేశాడు. బ్రేక్ తర్వాత జర్మనీ దూకుడు పెంచింది. తీవ్ర ఒత్తిడితో 68వ నిమిషం వరకు ఐవరీ కోస్ట్ పోరాడినప్పటికీ.. ఉండవ్ దాడికి తలవంచాల్సి వచ్చింది. నదీమ్ అమిరి ఇచ్చిన క్రాస్‌ను ఉండవ్ వాలీతో గోల్‌గా మలిచి స్కోరును సమం చేశాడు. అనంతరం అదనపు సమయంలో మరో గోల్ సాధించి జర్మనీకి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ విజయంతో జర్మనీ 2014 తర్వాత తొలిసారి ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుంది. మరోవైపు ఐవరీ కోస్ట్‌కు ఇంకా అవకాశాలు మిగిలే ఉన్నాయి. చివరి గ్రూప్ మ్యాచ్‌లో అరంగేట్ర జట్టు కురకావోపై గెలిస్తే తదుపరి దశకు చేరే అవకాశాలు సజీవంగా ఉంటాయి.

చైతన్య రథం సినిమా

సోమవారం 22 జూన్ 2026 X

# సింగ్ గీతం' కోసం ప్రభాస్ గానం




అందరూ ఈ రోజు చేసే దానిని సింగీతం శ్రీనివాసరావు ఇరవై ఏళ్ళ క్రితమే ఆలోచించి ఉంటారని తెలుగు చిత్రసీమలో ఓ సామెత ఉంది. ఆయన ఆలోచనలు రెండు తరాలకు ముం దుగా ఉంటాయనీ అంటూ ఉంటారు. సింగీతం శ్రీనివాసరావు 94 ఏళ్ళ వయసులో సింగ్ గీతం అనే సినిమా రూపొందించి వార్తల్లో నిలిచారు. మన దేశంలో ఇంత వయసులో సినిమా తీసిన మరో దర్శకుడు లేరనే చెప్పాలి. ఈ చిత్రాన్ని క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ నిర్మించడం విశేషం. ప్రస్తుతం నాగ్ అశ్విన్ తన కల్కి సీక్వెల్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తన హీరో రెబల్ స్టార్ ప్రభాస్‌ను 'సింగ్ గీతం' చూడమని నాగ్ అశ్విన్ కోరారు. ప్రభాస్ 'సింగ్ గీతం' సినిమా చూసి అందులో తనను ఎందుకు పెట్టలేదని డైరెక్టర్ ను అడిగారు. ప్రస్తుతం ఆ టాపిక్ హల్చల్ చేస్తోంది.

### సింగీతం.. ద గ్రేటెస్ట్

'సింగ్ గీతం' సినిమా చూసి ప్రభాస్ ఫిదా అయిపోయారు. అసలు అలాంటి ఓ వరైటీ మూవీలో తనను ఎంచుకోనందుకు కాసింత కినుక వహించారు. అర్ధరాత్రి పూటయినా సింగీతం శ్రీనివాసరావుకు వాయిస్ మెసేజ్ పెట్టి అభినందించారు. ఇదం తా తన 'కల్కి' డైరెక్టర్ నాగ్ అశ్విన్ కోసం ప్రభాస్ చేసిందే అని కొందరు అంటున్నారు. మరికొందరు ఆ సినిమా ప్రభాస్‌ను ఆకట్టుకున్నట్టే ఉందనీ చెబుతున్నారు. అందుకే ఈ సినిమాను తెరకెక్కించిన తీరును అడిగి తెలుసుకున్నారనీ ఈ వీడియో చూసిన వారు భావిస్తున్నారు.

### 'కల్కి' సీక్వెల్ పై ఆసక్తి..

'సింగ్ గీతం' మూవీకి విమర్శకుల ప్రశంసలు పుష్కలంగా లభిస్తున్నాయి. ఈ మూవీని నిర్మించిన నాగ్ అశ్విన్ అభిరుచినీ పలువురు ప్రశంసిస్తున్నారు. ఇదే సమయంలో ప్రభాస్ సినిమా చూసి అభినందించిన తీరూ ఆకట్టుకుంటోంది. ఈ సందడి ఇలా ఉంటే ప్రభాస్‌తో నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్ ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్‌లో ఇంట్రెస్ట్ మొదలయింది. 'కల్కి' సీక్వెల్ కంటే ముందే ప్రభాస్ నటించిన 'ఫౌజీ', 'స్పిరిట్' వస్తాయి. ఆ తరువాతే 'కల్కి' ఆగమనం. తొలి భాగంతో సూపర్‌హిట్ కొట్టేసి న నాగ్ అశ్విన్ రెండో భాగంతో ఏ తీరున మురిపిస్తారో అన్న ఆసక్తి ఫ్యాన్స్‌లో చోటు చేసుకుంది. 'సింగ్ గీతం' స్ఫూర్తితో 'కల్కి' సీక్వెల్‌లో ప్రభాస్‌తో పాట పాడిస్తారేమో చూడాలి.

# దసరా తర్వాతే


## సుకుమార్‌తో 'ఆర్సీ 17' షూటింగ్?



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, లెక్కల మాస్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'రంగస్థలం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి ఈ క్రేజీ కాంబో మరోసారి సిద్ధమైంది. 'ఆర్సీ 17'అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్‌ను గతంలో నే అధికారికంగా ప్రకటించారు. 'పుష్ప' చిత్రం తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన సుకుమార్, ఇప్పుడు రామ్‌చరణ్‌తో చేయబోయే సినిమాను అంతకుమించి ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే సుకుమార్, చరణ్ కూర్చొని కథ విషయమై సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు ఫిలిం నగర్ టాక్. అయితే ఈ సినిమా కథా చర్చలు దాదాపు చివరి దశకు చేరుకు న్నప్పటికీ సినిమా రెగ్యులర్ షూటింగ్ మాత్రం అనుకున్నదానికంటే కాస్త ఆలస్యం కానుందట. దసరా పండగ తర్వాతే ఈ ప్రాజెక్ట్‌ను సెట్స్‌పైకి తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నా రు. ఈ ఆలస్యానికి ప్రధాన కారణం మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్‌కు ఇటీవల జరిగిన గాయమేనని తెలుస్తోంది. చరణ్ తాజా చిత్రం 'పెద్ది' చిత్రీకరణ సమయంలో ఆయన చేతికి గాయమైంది. దీనికి సంబంధించి ఇప్పుడు చరణ్ ఒక చిన్న సర్జరీ చేయించుకో బోతున్నారని సమా చారం. సర్జరీ అనంతరం వైద్యుల సలహా మేరకు ఆయన కనీసం రెండు నుంచి మూడునెలల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. రామ్‌చరణ్ కోలుకోవడానికి సమయం పడుతుండటం తో, ఈ గ్యాప్‌ను దర్శకుడు సుకుమార్ పూర్తిగా 'ఆర్సీ 17' ప్రీ-ప్రొడక్షన్ పనుల కోసం ఉపయోగించు కోవాలని నిర్ణయించుకున్నారు.

# 350కి పైగా సినిమాలు..

## ఇప్పటికీ తెలుగు చదవడం రాదు



*టాలీవుడ్ సీనియర్ నటి, సహజనటిగా గుర్తింపు తెచ్చుకున్న జయసుధ నటన గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్నో దశాబ్దాలుగా వందలాది చిత్రాలలో అద్భుతమైన పాత్రలు పోషించి, కళ్లు చెమర్చే డైలాగ్ డెలివరీతో మెప్పించిన ఆమె ఇప్పటికీ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. ఒకప్పుడు వరుస ఇంటర్వ్యూలలో కనిపించే జయసుధ ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. తాజాగా ఆమె ప్రముఖ నటుడు రాజా రవీంద్ర హోస్ట్ చేస్తోన్న పాడ్ క్యాస్ట్‌లో పాల్గొని తన మనోగతాన్ని వివరించారు. ఇక ఈ పాడ్ క్యాస్ట్‌లో జయ సుధ.. తనకు ఇప్పటివరకు తెలుగు చదవడం, రాయడం రాదు అని చెప్పడం తెలుగు ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'ఇప్పటికీ నాకు తెలుగు రాయడం రాదు. మొన్న కూడా ట్రై చేశా.. జయసుధను జభసుధ అని రాశాను. రాదు అనుకున్న దాన్ని వదిలేస్తాను. తమిళ్ చదువుతాను. తమిళ్ ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నాను. అక్కడ గవర్నమెంట్ స్కూల్స్ అయినా ఇంగ్లీష్ బాగా నేర్పించేవారు. గొప్ప అని కాదు కానీ, ఇంగ్లీష్ బాగా వచ్చు. పంజాబీ ఫ్యామిలీలో ఉన్న వ్యక్తిని పెళ్లి చేసుకోని చెన్నైకి వచ్చాక ఆయనకు తమిళ్ వచ్చేసింది. బత మిళ్‌లో కేవలం 18 అక్షరాలే ఉంటాయి కాబట్టి అది ఈజీగా వచ్చింది కానీ, తెలుగులో 56 అక్షరాలు ఉండటం వల్ల నేర్చు కోలేకపోయాను. జిలేబీలు చూసిన ప్రతిసారీ నాకు తెలుగు అక్షరాలను చూసినట్లు ఉంటుంది. కానీ, నేను నేర్చుకోవడానికి చాలా ప్రయత్నించాను. ఎంత నేర్పించినా నాకు రాలేదు. అయితే దేవుడిచ్చిన గిఫ్ట్ వల్ల డైలాగ్స్ విని గుర్తుపెట్టుకుని చెప్పడం అలవాటుగా మారింది' అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. 350 పైగా సినిమాలు చేసి 9 నంది అవార్డులు, 7 ఫిలింఫేర్ అవార్డులు గెలుచుకున్న జయసుధ తెలుగు రాదు అనడంపై పలువురు మండిపడుతున్నారు.*

# రామ్ - భాగ్యశ్రీ ప్రేమాయణం నిజమేనా?

ఇండస్ట్రీలో పుకార్లు అనేవి సర్వసాధారణం. హీరోహీరోయిన్స్ కలిసి కనిపిస్తే వారిమధ్య ప్రేమాయణం నడుస్తోందని వార్తలు పుట్టుకొస్తాయి. అయితే వాటిలో కొన్ని ప్రేమకథలు నిజంగా కూడా అయ్యాయి. అలా ఈ మధ్య రూమర్స్‌తో మొదలై పెళ్లితో ముగిసిన జోడీ విజయ్ దేవరకొండ-రష్మిక. ఈ కన్నడ బ్యూటీ ఎట్టకేలకు తెలుగింటి కోడలిగా మారింది. ఇక తాజాగా మరో భామ తెలుగింటి కోడలు కాబోతుందా? అంటే నిజమే అని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ అందం మరెవరో కాదు భాగ్యశ్రీ బోర్సే . మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు పరిచేయమైన ఈ భామ మొదటి సినిమాతోనే విజయాన్ని అందుకోలేకపోయినా ప్రేక్షకుల గుండెల్లో స్థానాన్ని మాత్రం సంపాదించుకుంది. ఆ తరు వాత రామ్ పోతినేని సరసన ఆంధ్రా కింగ్ తాలూకాలో నటించిం ది. ఈ సినిమా కూడా విజయాన్ని అందించలేదు కానీ.. ప్రేమను అందించింది. గత కొన్ని రోజులుగా ఇండస్ట్రీ సర్కిల్స్‌లో రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సేల మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ విపరీతమైన ప్రచారం జరుగుతోన్న విషయం తెల్సిందే. భాగ్యశ్రీ కోసమే రామ్ లిరిసిస్ట్‌గా, సింగర్‌గా మారాడని కూడా టాక్ నడి చింది. అయితే ఈ వార్తలను రామ్ కొట్టిపడేశాడు. కానీ, భాగ్యశ్రీ మాత్రం రామ్‌తో రిలేషన్ గురించి గట్టి హింట్ ఇచ్చేసింది. తాజా గా సుమ టాక్‌షోలో భాగ్యశ్రీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఆమె నటిస్తోన్న లెనిన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అఖిలతో కలిసి సుమ టాక్ షోలో పాల్గొన్న భాగ్యశ్రీ 'నా మొదటి ఇల్లు ఔరంగాబాద్..నా సెకండ్ హోమ్ హైదరాబాద్..ఆల్రెడీ ఉంది" అని చెప్పింది. ఈ ఒక్క



స్టేట్‌మెంట్‌తో రామ్ అభిమానులు, నెటిజన్లు వీరిద్దరి మధ్య ప్రేమ నిజమేనని సోషల్ మీడియా వేదికగా కన్ఫర్మ్ చేసేస్తున్నారు. మరి త్వరలోనే రామ్ - భాగ్యశ్రీ పెళ్లి కబురు చెప్తారేమో చూడాలి.

# హనుమాన్ త్రీడీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్

టాలీవుడ్‌ని పాన్ ఇండియా లెవెల్‌లో నిలబెట్టిన చిత్రాల్లో హనుమాన్ కూడా ఒకటి. 2024లో రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి హిస్టరీ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. తేజ సజ్జా, అమృత అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి నిర్మించారు. హనుమాన్ సక్సెస్ తరువాత తేజ రేంజ్ మారిపోయింది. అంతా బావుంది అనుకొనే టైమ్‌లో ప్రశాంత్ వర్మ-నిరంజన్‌రెడ్డి మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెల్సిందే. తాజాగా హనుమాన్ సినిమా జూన్ 25న త్రీడీ వెర్షన్‌లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ప్రసాద్స్ ఐమాక్స్‌లో ఈ చిత్ర 3డీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఆదివారం ఘనంగా నిర్వహించింది. మెగా హీరో సాయిదుర్గ తేజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ వేడుకలో హీరో తేజ సజ్జా, నిర్మాత కె.నిరంజన్‌రెడ్డితో పాటు మిగిలిన సాంకేతిక నిపుణులు పాల్గొ న్నారు. అయితే ఈ బిగ్గెస్ట్ ఈవెంట్‌లో సినిమాను క్రియేట్ చేసిన మెయిన్ కెప్టెన్,



దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్కడా కనిపించకపోవడం ఇండస్ట్రీ వర్గాలతో పాటు సినీ అభిమానులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి కారణం డైరెక్టర్ - ప్రొడ్యూసర్ మధ్య గొడవలే అని టాక్.సినిమా వార్తలు దర్శకుడు ప్రశాంత్ వర్మ, ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి మధ్య బడ్జెట్ మరియు లాభాల వాటా విషయంలో విభేదాలు తలెత్తాయి. ఈ గొడవ కాస్తా సోషల్ మీడియా వేదికగా పరోక్ష యుద్ధానికి దారితీసింది. సోషల్ మీడియాలో ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు కూడా. సక్సెస్ తెచ్చిన క్రెడిట్, లాభాల పంపకాల చుట్టూ తిరిగిన ఈ వివాదం వల్ల ఈ క్రేజీ కాంబినేషన్ పూర్తిగా విడిపోయింది. ఈ గొడవల తాలూకు ప్రభావం 'హనుమాన్ సీక్వెల్ అయిన జై హనుమాన్ ప్రాజెక్ట్‌పై గట్టిగా పడింది. పాత ప్రొడ్యూసర్ నిరంజన్‌రెడ్డితో కలిసి ఈ సీక్వెల్ చేయకూడదని గట్టిగా డిసైడ్ అయిన ప్రశాంత్‌వర్మ, జై హనుమాన్ సినిమాను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ అయిన మైత్రీ మూవీ మేకర్స్ చేతిలో పెట్టాడు. ఇక ఇప్పుడు నిరంజన్‌రెడ్డి.. ప్రశాంత్ వర్మకు చెప్పకుండానే హనుమాన్ సినిమాను 3డిలో రిలీజ్ చేస్తున్నాడా..? లేక డైరెక్టర్‌కి చెప్పినా కూడా ఈ ప్రమోషన్స్‌కి రాలేదా..? అనేది తెలియాల్సి ఉంది. ఏదిఏమైనా టాలీవుడ్ చరిత్రను తిరగరాసిన హనుమాన్ సినిమాను సృష్టించిన ఘనత కచ్చితంగా ప్రశాంత్ వర్మకే దక్కుతుంది. అలాంటి కెప్టెన్ లేకుండా ఈ సినిమా ప్రమోషన్స్ సవ్యంగా సాగుతాయా.. లేదా.. అనేది చూడాలి.